## నిరంతరం అప్రమత్తంగా ఉండాలి

### -అలిపిరి తనిఖీకేంద్రంలో తిరుమల డిఎస్పీ విజయశేఖర్

తిరుమల, ఆగస్ట్ 25ప్రభాతవార్తప్రతినిధి:



ఏడుకొండలవేంకటేశ్వరస్వామి కొలువైన తిరుమలకు ప్రధాన ప్రవేశమార్గం అలిపిరి సప్తగిరి తనిఖీ కేంద్రంలో సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉం డాలని తిరుమల డిఎస్పీ కె.విజయ శేఖర్ సూచించారు. తిరుమలకు వస్తున్న భక్తులు తనిఖీ కేంద్రంలో లగేజీ, వాహనాలు నిశితంగా పరిశీలించిన తరువాతే పైకి పంపాలన్నారు. రానున్న బ్రహ్మోత్సవాలను దృష్టిలో ఉంచుకుని తనిఖీ కేంద్రంలో భద్రతను మరింత పటిష్టంచేయాలన్నారు. బ్రహ్మోత్సవాల సమయంలో కూడా కొండకు నిషేధిత పదార్థాలు తీసుకురాకుండా, భక్తులు ప్రశాంతంగా తిరుమలకు చేరుకునేలా చూడటంలో భాగంగా తిరుమల డిఎస్పీ విజయశేఖర్ ఆదివారం ఉదయం అలిపిరి తనిఖీ కేంద్రంలో తనిఖీలు చేయడం విశేషం.


# తిరుపతి - చిత్తూరు



తెలుగు జాతీయ దినపత్రిక

వార్త




## అంకితభావంతో సేవలు

### -అదనపు ఈఓ వెంకయ్యచౌదరి



తిరుమల, ఆగస్ట్ 25ప్రభాతవార్తప్రతినిధి: శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనం కోసం ఇక్కడకు వస్తున్న భక్తులు దర్శనానంతరం అసౌకర్యం లేకుండా లడ్డూలు కొనుగోలు చేసేలా చూడాలని, అందుకు అవసరమైన రీతిలో సేవలందించాలని టిటిడి అదనపు ఈఓ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి సూచించారు. భక్తుల రద్దీ సమయంలో కూడా లడ్డూకౌంటర్ల వద్ద నిరీక్షణ లేకుండా త్వరితగతిన లడ్డూలు అందించాలన్నారు. మాఢవీదుల్లోకి గ్యాలరీల్లోకి ప్రవేశ, నిష్క్రమణ మార్గాలు సాఫీగా ఉండాలన్నారు. టిటిడి అదనపు ఈఓ వెంకయ్యచౌదరి ఆదివారం ఉదయం లడ్డూకౌంటర్లు, మాఢవీధులను తనిఖీ చేశారు.

# ప్రతి సంఘ సభ్యురాలు లక్షాధికారి

## ప్రధాని నరేంద్రమోడి పిలుపు

చిత్తూరు, ఆగస్టు 25 ప్రభాతవార్త:

స్వయం సహాయక సంఘాల్లోని ప్రతి సభ్యురాలు లక్షాధిపతి కావాలనేది ప్రభుత్వ ఆశయమని ప్రధాని నరేంద్రమోడి పేర్కొన్నారు. ప్రధాని నరేంద్రమోడి మహారాష్ట్రలోని జలగాన్ నుండి స్వయం సహాయక సంఘ సభ్యులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రధాని ప్రసంగంను స్వయం సహాయక సంఘ సభ్యులు విక్షించడానికి చిత్తూరు కలెక్టరేట్‌తో పాటు మండల, గ్రామీణ ప్రాంతాల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్రమోడి ప్రసంగిస్తూ స్వయం సహాయక సంఘ సభ్యులు ఆర్థికంగా బలోపేతం కావడానికి అనేక కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకుని ప్రతి ఒక్క సంఘ మహిళ లక్షాధిపతి కావాలన్నదే ప్రధాన సంకల్పమన్నారు. లక్ పత్ దీది పథకం ఉద్దేశం ఇదేనన్నారు. కేంద్ర ప్రభుత్వం నిర్ధేశించిన లక్‌పత్ దీదితో పేదల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని, వున్న అవసరాలను సద్వినియోగం చేసుకుని తమ జీవితాలకు చక్కని బాట వేసుకోవాలని ప్రధాని పిలుపునిచ్చారు. చిత్తూరు కలెక్టరేట్‌లో జరిగిన వీడియో కాన్ఫరెన్స్‌కు డిఆర్‌డిఎ పిడి డిఎంకె తులసీ, ఎల్‌డిఎం హరీష్, స్వయం సహాయక సంఘ సభ్యులు హాజరయ్యారు.

**మహిళలను లక్షాధికారులుగా మార్చడానికి కార్యాచరణ ప్రణాళిక : డిఆర్‌డిఎ పిడి డిఎంకె తులసీ**

స్వయం సహాయక సంఘాల్లోని సభ్యుల్లోని లక్ష మందిని లక్‌పత్ దీది కార్యక్రమం ద్వారా లక్షాధిపతులుగా తయారు చేయడానికి కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ డిఎంకె తులసీ అన్నారు. ప్రధాని వీడియో కాన్ఫరెన్స్ అనంతరం డిఆర్‌డిఎ పిడి డిఎంకె తులసీ మహిళా సంఘ సభ్యులతో మాట్లాడుతూ ప్రధానంగా జీవనోపాదుల పెంపు కల్పన, స్థానికంగా వున్న వనరులను సద్వినియోగం చేసుకుని వ్యాపార కార్యక్రమాలతో జీవన ప్రమాణాలు మెరుగుపరచుకునే విధంగా సంఘ సభ్యులను తీర్చిదిద్దడానికి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. అలాగే మారుతున్న కాలంకు అనుగుణంగా సంఘ సభ్యుల్లోనే నైపుణ్యంను వెలికి తీసి ఆ దిశగా వారు ఆర్థికంగా అభివృద్ధి చెందేవిధంగా చర్యలు చేపట్టాలనే సంకల్పంతో ఉన్నామన్నారు. వంద రోజుల ప్రణాళికలు ఇందుకోసం రూపొందించడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా బ్యాంకు లింకేజీ, స్త్రీనిధి, ఉన్నతి తదితర రుణాల కింద 5,738 మంది సభ్యులకు 117.30 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందన్నారు. రానున్న రోజుల్లో స్వయం సహాయక సంఘ సభ్యులు ఆర్థికంగా స్థిరపడడానికి ముందుకు వెళ్ళే విధంగా చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. సంఘ సభ్యులు సైతం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్ధేశించిన పథకాలతో ఆర్థికంగా స్థిరపడే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో డిపిఎంలు రవికుమార్, ప్రకాష్, నాగేశ్వరరావు, ఎపిఎంలు సూరి, జ్యోతి, భాస్కర్, పలువురు స్వయం సహాయక సంఘ సభ్యులు పాల్గొన్నారు.



లక్‌పత్ దీది కార్యక్రమంను ప్రారంభించి ప్రధాని నరేంద్రమోడి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌ను వీక్షిస్తున్న డిఆర్‌డిఎ డిపి డిఎంకె తులసీ

## కాణిపాకంలో ముమ్మరంగా సాగుతున్న

# బ్రహ్మోత్సవ ఏర్పాట్లు



విద్యుత్ దీపాలంకరణ చేస్తున్న సిబ్బంది

కాణిపాకం, ఆగస్టు 25 ప్రభాతవార్త:

కాణిపాకం శ్రీవరసిద్ది వినాయకస్వామివారి దేవస్థానంలో సెప్టెంబర్ 7 నుండి జరుగనున్న స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలకు దేవస్థానం వద్ద ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. దేవస్థానంలో సెప్టెంబర్ 7 నుండి స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి. ప్రతిఏటా 21 రోజులు పాటు జరిగే ఈఉత్సవాలను అత్యంత ఘనంగా నిర్వహిస్తుంటారు. బ్రహోత్సవాల నిర్వహణకు కేవలం 10 రోజుల వ్యవధి మాత్రమే వుండడంతో ఆలయ అధికారులు ఏర్పాట్లును ముమ్మరంగా సాగిస్తున్నారు. ఈమేరకు ప్రధాన ఆలయంతో పాటు పరివార ఆలయాలకు రంగులు వేయడం పూర్తికాగా విద్యుద్దీపాలంకరణ పనులను చురుగ్గా నిర్వహిస్తున్నారు. ప్రధాన ఆలయంతో పాటు పరివార ఆలయాలను రంగరంగుల ఎల్‌ఈడీ విద్యుద్దీపాలతో అలంకరిస్తున్నారు. అలాగే కాణిపాకంతో ఆలయ పరిసరాల్లో విద్యుద్దీప ఆర్చిలను తీర్చిదిద్దుతున్నారు. ఈమేరకు ప్రధాన ఆలయంలోని అన్వేటి మండపంతో పాటు సుపథమండపంలలో రంగవల్లులను తీర్చిదిద్దుతున్నారు. ఈమేరకు ఆలయ పరిసరాల్లో దేవతామూర్తుల విద్యుత్ ఆర్చిలను ఏర్పాటు చేస్తున్నారు. దీనితో పాటు బ్రహ్మోత్సవాల ప్రచారంలో భాగంగా ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని ప్రలు ప్రాంతాలలో స్వాగత ఆర్చిలను ఏర్పాటు చేస్తున్నారు. మిగిలిన ఏర్పాట్లును సకాలంలో పూర్తి చేయడానికి ఆలయ ఇంజనీరింగ్ అధికారులు చర్యలు చేపడుతున్నారు.

## కేంద్ర మంత్రి గడ్కరీ ఆదేశాలతో

# కేంద్ర కమిటీ తిరుపతి రాక

### ఆర్టీసి అధికారులతో కలిసి తిరుపతి బస్టాండులో ఎంపి గురుమూర్తి సమీక్షా సమావేశం




తిరుపతి హెల్త్, ఆగస్టు 25, ప్రభాతవార్త

తిరుపతిలో ఇంటర్ మోడల్ బస్టాండ్ నిర్మించేందుకు కార్యాచరణ వేగవంతం అయ్యింది. నిర్మాణ పనులకు టెండర్లు పిలిచి వేగవంతం చేయడాలని కోరుతూ గత వారం ఢిల్లీలో కేంద్ర మంత్రి నితిన్ గడ్కరిని తిరుపతి ఎంపి డా. గురుమూర్తి కలిసి చర్చించిన తరువాత త్వరితగతిన పనులు మొదలయ్యేలా చూడాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ నేపథ్యంలో నేడు నేషనల్ హై వేస్ లాజిస్టక్స్ మేనేజ్మెంట్ లిమిటెడ్ సిఈఓ ప్రకాష్ గౌర్, ప్రాజెక్ట్ డైరెక్టర్ పూజా మిశ్రా తిరుపతి విచ్చేశారు. తిరుపతి బస్టాండులో సమీక్షా సమావేశం నిర్వహించిన పిదవ బస్టాండ్ ప్రాంగణాన్ని పరిశీలించి వివరాలను తెలుసుకొన్నారు. అనంతరం తిరుపతి ఎంపీ గురుమూర్తి మాట్లాడుతూ మల్లి మోడల్ బస్టాండ్ నిర్మాణ పనులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలోని గత ప్రభుత్వ హయాంలోనే అన్ని అనుమతులు వచ్చాయని కానీ బస్టాండ్ డిజైన్‌లలో కొన్ని మార్పులు కోరడంతో అవి సిద్ధం అయ్యేలోగా ఎన్నికల కోడ్ రావడంతో నిర్మాణ పక్రియ ఆగిందని అన్నారు. ఇంటర్ మోడల్ బస్టాండ్ నిర్మాణం భవిష్యత్ ప్రయాణికుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అధునాతనంగా నిర్మిస్తున్నారని అన్నారు. ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం త్వరతిగతిన స్పందించినట్లయితే టెండర్లు పూర్తయి త్వరలో పనులు మొదలవుతాయని ఎంపి డా. గురుమూర్తి తెలియజేశారు.

## ప్రకృతి వ్యవసాయం పరిశీలనకు

# నేడు శ్రీలంక రైతులు రాక

కుప్పం, ఆగస్టు 25 ప్రభాతవార్త:

కుప్పం నియోజకవర్గంలో జరుగుతున్న ప్రకృతి వ్యవసాయ సాగును క్షేత్ర స్థాయిలో పరిశీలించడానికి సోమ, మంగళవారాల్లో శ్రీలంక దేశం నుండి 20 మంది రైతులు వస్తున్నారు. శ్రీలంక అమృత భూమి ప్రాజెక్టు నుండి 20 మంది రైతులు కుప్పంలో జరుగుతున్న ప్రకృతి వ్యవసాయం సాగును పరిశీలిస్తారని ప్రాజెక్టు మేనేజర్ వాసు ఓ ప్రకటనలో తెలిపారు. రైతు సాధికారిత సంస్థ ఆధ్వర్యంలో విస్తృతంగా, సమర్థవంతంగా ప్రకృతి వ్యవసాయ సార్వత్రిక సూత్రాలకు అనుగుణంగా అమలు అవుతున్న ప్రకృతి వ్యవసాయ కార్యక్రమాలను శ్రీలంక రైతులు పరిశీలిస్తారని ఆయన పేర్కొన్నారు.

# వికసిత్ భారత్ సాకారానికి జనాభా పెరుగుదల పెనుముప్పు

తిరుపతి క్రీడ, ఆగస్టు 25, ప్రభాతవార్త

భారత గ్రామీణ అధ్యయనం, పరిశోధన అకాడమీ ఆధ్వర్యంలో ఈ నెల 25వ తేదిన జూమ్ అంతర్జాలం ద్వారా భారతదేశంలో జనాభా పెరుగుదల 2047 వికసిత్ భారత్ సాధనలో ఎదురవుతున్న సవాళ్లు అనే అంశంపై నిర్వహించిన చర్చా కార్యక్రమంలో పాల్గొన్న దూరదర్శన్ అదనపు డైరెక్టర్ జనరల్ డాక్టర్ రేవూరి అనంత పద్మనాభరావు మాట్లాడుతూ వికేంద్రీకృత ప్రణాళిక, అమలును ప్రోత్సహించడం, మీడియా ద్వారా జనాదరణ పొందిన ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజలకు ఉన్న అపోహలను తొలగించడం, విధాన నిర్ణేతల నిర్ణయాలు, లక్ష్యాల విజయానికి అందుబాటులో ఉన్న ఆర్థిక వనరుల మధ్య సమతుల్యత పాటించడం అత్యంత ముఖ్యమైన అంశాలని స్పష్టం చేశారు. పూణేలోని అంతర్జాతీయ దీర్ఘాయువు కేంద్రం సంచాలకుడు ఆచార్య కె. శివరాజా మాట్లాడుతూ వృద్ధాప్య జనాభా, బాల్య జనాభా, యువత జనాభా, వృద్ధుల దుర్బలత్వం, సీనియర్ సిటిజన్ల మెరుగైన శ్రేయస్సు కోసం ప్రభుత్వాలతో పాటు స్వచ్ఛంద సంస్థలు, మేధావులు, విద్యా సంస్థలు కలిసి కట్టుగా పనిచేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని, ఈ మహాయజ్ఞంలో ముఖ్యంగా యువత భాగస్వామ్యం వహించినప్పుడే ప్రభుత్వం ఆశించిన వికసిత్ భారత్ లక్ష్యం నెరవేరుతుందని




## నిపుణుల అభిమతం

అభిప్రాయపడ్డారు. శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం జనాభా అధ్యయన విభాగం విశ్రాంత ఆచార్యుడు డాక్టర్ ఎంఎస్ఆర్ మూర్తి మాట్లాడుతూ సామాజిక అభివృద్ధిలో యువత భాగస్వామ్యం, మాదకద్రవ్య వ్యసనం, మానసిక ఆరోగ్యం, పోషకాహార లోపం, పిల్లల దుర్వినియోగం, గ్రామీణ ప్రాంతాల్లో జనాభా నిష్పత్తితో ఆసుపత్రుల స్థాపన వంటి అంశాల పరిష్కారానికి జాతీయ ఆరోగ్య సంస్కరణలను తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఉద్ఘాటించారు. చర్చా గోష్టి కార్యక్రమం అనంతరం ఉపన్యాసకులు, ఆహ్వానితులు, జనాభా పెరుగుదలను అరికట్టడంతో పాటు, గ్రామ సీమల అభివృద్ధిపై అధిక దృష్టిని సారించడం, మహిళా సాధికారతకు పెద్దపీట వేయడం, యువత అభివృద్ధికి మరిన్ని అవకాశాలు కల్పించడం దేశ సంపదను అన్ని వర్గాలకు సమానంగా లభ్యమయ్యే విధంగా చర్యలు చేపట్టడం, సమాజంలో కూరుకుపోయిన అవినీతి మహమ్మారిని అంతమొందించడం, అభివృద్ధి కార్యక్రమాలలో ప్రజల భాగస్వామ్యాన్ని మరింతగా పెంచడం వంటి అంశాలను అమలు చేసినప్పుడు 2047 వికసిత్ భారత్ లక్ష్యసాధన సులభతరం అవుతుందని ఏకగ్రీవంగా తీర్మానించారు. అగ్రశ్రీ సహాయ సంచాలకుడు డి సాయి కుమార్ వందన సమర్పణ చేశారు.

## నేడు కృష్ణాష్టమి వేడుకలతో

# తిరుపతిలో ట్రాఫిక్ ఆంక్షలు

### -ఇస్కాన్ మార్గం పరిసరాల్లో వాహనాలు నిషేధం



తిరుపతి, ఆగస్ట్ 25ప్రభాతవార్త:

తిరుపతిలో వేడుకగా జరిగే శ్రీకృష్ణాష్టమి జన్మదినం కార్యక్రమాలకు ఇస్కాన్ ఆలయం వేదికగా మారిందని, ఈ కారణంగా సోమవారం ఉదయం నుండి రాత్రి వరకు పూర్తిగా నగరంలో ట్రాఫిక్ ఆంక్షలు అమలవుతున్నాయి. ఇస్కాన్ ఆలయం ఉన్న హరేరామహరేకృష్ణ మార్గం, రుయా ఆస్పత్రి మార్గం, లింకు బస్టాండ్ మార్గం, ఖాదీకాలనీ మార్గంలో పూర్తిగా నేడు వాహనాలు రాకపోకలు నిషేధించారు. బారికేడింగ్స్ ఏర్పాటుచేశారు. ఆలయానికి వచ్చే భక్తులు తమ ద్విచక్రవాహనాలను అలిపిరి లింకుబస్టాండ్‌లో పార్కింగ్ చేసి కాలినడకన గుడికి చేరుకోవాలి యాత్రికులు ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా సూచనలు పాటించాలని జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు, అలిపిరి సిఐ పిఎస్‌వి రామ్‌కిశోర్ కోరారు.

# యుపిఎస్, జిపిఎస్ ఒక్కటే!

చిత్తూరు, ఆగస్టు 25 ప్రభాతవార్త:

కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన యునిటైడ్ పెన్షన్ సిస్టం ఇది వరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన జిపిఎస్‌కు ఏ మాత్రం తేడా లేదని ఉద్యోగులకు ఒక్క ఓల్డ్ పెన్షన్ స్కీమ్ మాత్రమే అమలు చేయాలని జిల్లా యుటిఎఫ్ కార్యవర్గ సమావేశం డిమాండ్ చేసింది. యుటిఎఫ్ టీచర్స్ హోమ్‌లో ఆదివారం జిల్లా యుటిఎఫ్ అధ్యక్షులు ఎం.సోమశేఖర్‌నాయుడు అధ్యక్షతన యుటిఎఫ్ కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో యుటిఎఫ్ నాయకులు మాట్లాడుతూ నిన్నటి రోజు కేంద్ర ప్రభుత్వం ఉద్యోగులకు యుపిఎస్ విధానంను అమలు చేయాలని నిర్ణయం తీసుకుం దన్నారు. రాష్ట్ర యుటిఎఫ్ కార్యదర్శి జివి రమణ, జిల్లా యుటిఎఫ్ నాయకులు ఎం. సోమశేఖర్‌నాయుడు, ఎన్.మణిగండన్, పి.సుధాకర్‌రెడ్డి, పిఆర్.మునిరత్నం, రెహెనాబేగం, కె.ప్రసన్న కుమార్, టి.రఘుపతిరెడ్డి, కె.దీనావతి, సిపి ప్రకాష్, ఎస్‌పి భాషా, జగన్‌మోహన్‌రెడ్డి, ఎ.కృష్ణమూర్తి, కె.రెడ్డప్పనాయుడు, సరితలు పాల్గొన్నారు.

## మలేషియాలో అంతుచిక్కని

# కుప్పం మహిళ ఆచూకీ

### సిఎం చంద్రబాబు ఆదేశాలతో ప్రభుత్వం ప్రత్యేక చొరవ.. కొనసాగుతున్న విస్తృత గాలింపు !!



కుప్పం, ఆగస్టు 25 ప్రభాతవార్త

కుప్పం మున్సిపల్ పరిధి అనిమిగాని పల్లికి చెందిన విజయలక్ష్మి (40) అనే మహిళ మలేషియా రాజధాని కౌలాలంపూర్ నగరంలో మ్యాన్ హోల్‌లో పడి గల్లంతైన విషయం విదితమే. అయితే విషయం తెలుసుకున్న సిఎం చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రభుత్వ ఉన్నతాధికారులు ఇమ్మిగ్రేషన్ అధికారులతో చర్చించి విజయలక్ష్మి ఆచూకీ కోసం ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారు. ఆదివారం నాడు సైతం విజయలక్ష్మి ఆచూకీ కోసం కౌలాలంపూర్‌లో అక్కడి ప్రభుత్వ అధికారులు విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టారు. జెసిబి యంత్రాల సాయంతో అక్కడి అధికారులు మ్యాన్‌హోల్‌లో దిగి విజయలక్ష్మి జాడ కోసం తీవ్రంగా యత్నిస్తున్నారు. కాగా విజయలక్ష్మికి చెందిన చెప్పు ఒకటి బురదలో అంటుకుపోయి లభ్యమైనట్లు తెలిసింది.

**బ్రతుకు తెరువుకై వెళ్లి :**

అనిమిగానిపల్లి గ్రామంలో ఉండే ప్రజలు చాలావరకు జీవనోపాధి కోసం విదేశాలకు వెళ్లి అక్కడ చిన్న చిన్న వ్యాపారాలు చేసుకుని జీవించేవారు. అయితే కోవిడ్ తర్వాత ఈ గ్రామ ప్రజలు విదేశాలకు వెళ్లడం తగ్గించేశారు. ఇటీవలే విజయలక్ష్మితో పాటు ఐదారు మంది పొట్టకూటికోసం కౌలాలంపూర్ వెళ్లారు. అక్కడ విజయలక్ష్మి ఫ్యాన్సీ ఐటమ్స్ విక్రయించేవారు. అయితే మూడు రోజుల క్రితం విజయలక్ష్మి కౌలాలంపూర్‌లో రోడ్డుపై నడుచుకుని వెళ్తుం డగా ఉన్నట్టుండి మ్యాన్‌హోల్‌లో పడి గల్లం తైంది. కాగా విజయలక్ష్మితో పాటు కౌలాలంపూర్ వెళ్లిన వారు కూడా ఆమె జాడ కోసం విశేషంగా

# వేగంగా ఎలక్ట్రిక్ బస్‌స్టేషన్ నిర్మాణం!

ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:

తిరుమలలో పర్యావరణ పరిరక్షణకు వీలుగా విద్యుత్‌తో నడిచే ఆర్టీసి బస్సులను ప్రవేశపెట్టడంతో వాటికి ఛార్జింగ్ అవసరాలకు బాలాజీనగర్‌లో బస్‌స్టేషన్ నిర్మాణం పనులు జోరుగా సాగుతున్నాయి. గతనెలలో ఏకంగా ఆర్టీసి ఎండి, ప్రస్తుత డిజిపి సిహెచ్ ద్వారక తిరుమలరావు తిరుమల సందర్శనలో ఈ స్థలాన్ని పరిశీలించారు. స్థలంఅనువుగా ఉండటంతో చకచకా నిర్మాణ పనులు మొదలుపెట్టారు. ప్రస్తుతం తిరుమల-తిరుపతి మధ్య 70వరకు విద్యుత్ ఆర్టీసి బస్సులు నడుస్తున్నాయి. కాలుష్యరహిత ఎలక్ట్రిక్ వాహనాలను ప్రయోగాత్మకంగా టిటిడిలోని వివిధ విభాగాల్లో పనిచేస్తున్న అధికారులు వినియోగించారు. దీనివల్ల కాలుష్యశాతం తిరుమల ఘాట్‌రోడ్లపై తగ్గిందనే శాస్త్రవేత్తలు అంచనావేశారు. ఇప్పుడు తిరుమల ఘాట్‌రోడ్లపై 70వరకు విద్యుత్‌తో నడిచే ఆర్టీసి బస్సులు తిరుగుతున్నాయి. నిర్వహణ ఖర్చుకూడా బాగా తగ్గడంతో ఆ దిశగా ఆర్టీసి ముందుచూపుతో వ్యవహరిస్తోంది. ఏకంగా తిరుమలకు 150వరకు విద్యుత్ బస్సులు నడిపితే అందుకు తగ్గట్లు ఆర్టీసి డిపోను కూడా ఎలక్ట్రిక్‌గా మార్చుచేసే పనులు మొదలుపెట్టింది. బాలాజీనగర్‌కు పక్కన అవసరమైన సుమారు 2.86ఎకరాల స్థలంలో ఎలక్ట్రికల్ బస్‌స్టేషన్ ఏర్పాటు జరుగుతోంది. ఈ స్థలంలో ఆర్టీసి అవసరమైన నిర్మాణాలు, మార్పులు చేపట్టింది. ఇప్పటికే తిరుమలలో డీజిల్‌తో నడిచే వాహనాలను కూడా క్రమంగా తగ్గిస్తున్నారు. పూర్తిగా విద్యుత్‌తో నడిచే వాహనాలను కొండకు అనుమతించాలనే ఆలోచన ఉంది. తిరుమలడిపోకు చెందిన సుమారు 60వరకు బస్సులు ఉన్నాయి. ఈ బస్సులు తమిళనాడు, కర్నాటక, తిరుపతి



ప్రాంతాల మధ్య నడుస్తున్నాయి. ఈ బస్సులన్నిటినీ విద్యుత్‌తో నడిచేవి తీసుకువచ్చేలోపు అందుకు అనుగుణంగా ఎలక్ట్రిక్ బస్‌స్టేషన్ కూడా నిర్మించి, పూర్తిస్థాయిలో గ్యారేజీ, పరికరాలు, విద్యుత్ ఛార్జింగ్ పాయింట్లు తదితర సౌకర్యాలను సమకూర్చుకోనుంది. రానున్న అక్టోబర్‌నెలలోపు ఈ పనులు పూర్తయి మరిన్ని విద్యుత్ బస్సులు ప్రవేశపెట్టాలని ఆర్టీసి సిద్దంగా ఉంది.




## కూటమి ప్రభుత్వాన్ని ప్రజల్లో విస్తృతంగా తీసుకెళ్తాం

కుప్పం, ఆగస్టు 25 ప్రభాతవార్త



కూటమి ప్రభుత్వాన్ని ప్రజల్లో మరింత విస్తృతంగా తీసుకెళ్తామని జనసేన నియోజకవర్గ సమన్వయకర్త డా॥ నరేష్ పేర్కొన్నారు.ఆదివారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సిఎం చంద్రబాబు నాయుడు సూచనలతో డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ ఆదేశాలతో ఇటీవల నిర్వహించిన గ్రామసభల్లో ప్రజలనుంచి అందిన సమస్యలపై ప్రభుత్వం స్పందించి పరిష్కరిస్తుందన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా 13326 గ్రామసభలు నిర్వహించడం జరిగిందనా న్నరు. ఈసభలకు ప్రజలనుంచి మంచి స్పందన లభించిందన్నారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలు, వాటి పరిష్కారం కోస ం గ్రామసభల్లో తీర్మానాలు చేయడం జరిగిందన్నారు. గ్రామాల అభివృద్ధికి అవసరమైన మౌలిక వసతుల కల్పనకు గ్రామసభల్లో చర్చించడం జరిగిందని తెలిపారు. కుప్పంలో ఎమ్మెల్సీ డా॥ కంచర్ల శ్రీకాంత్‌తో పాటు కూటమి నేతలు పాల్గొన్నారు. అటవీశాఖ పరిధిలో ఈనెల 30న మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టడం జరుగుతుందన్నారు. యువత ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కోరారు. సెప్టెంబర్ 2న డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ జన్మదినం సందర్భంగా కార్యకర్తలు మొక్కలు నాటే కార్యక్రమం చేపడ్తామన్నారు. కార్యక్రమాల్లో గుడుపల్లె అధ్యక్షుడు అమీర్, నేతలు హరీష్, నవీన్, పవన్ మహేష్, మునెప్ప, బాలు, పాండు, నవనీత, సురేష్, మునిరాజు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు ఆర్థికంగా ఎదగాలి

రామకుప్పం, ఆగస్టు 25 ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం అందించే సహకారంతో మహిళలు ఆర్థికంగా ఎదగాలని మండల టిడిపి అధ్యక్షుడు ఆనందరెడ్డి, నేతలు చిన్నికృష్ణ, చలపతి పేర్కొన్నారు. ఆదివారం జరిగిన డ్వాక్రా సంఘాల సమావేశంలో వారు మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల కోసం ప్రతిష్టాత్మక ంగా తీసుకున్న లక్పతి దీదీ వందరోజుల కార్యక్రమంలో మహిళలు భాగస్వాములై బ్యాంకులో రుణాలు పొంది చిన్న పరిశ్రమలు ఏర్పాటుచేసుకుని అభివృద్ధి చెందాలన్నారు. సిఎం చంద్రబాబునాయుడు పురుషులతో సమానంగా మహిళల ఆదాయం పెంచాలని ఆలోచిస్తున్నారన్నారు.అనంతరం మహిళలకు అరవై లక్షల చెక్కును అందజేశారు. కార్యక్రమంలో పట్ర నారాయణ, రమేష్‌బాబు, గిరిదాస్, విశ్వనాథ్, వెంకటరమణ, సుబ్రి, పెరుమాళ్, అల్లిశీను, మంజునాథ్, పద్మమ్మ, ఎపిఒ లావణ్య, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

## కుప్పం ప్రజలకు కంటి వెలుగు కార్యక్రమం వరం

### – కడ పిడి వికాస్ మర్మత్

శాంతిపురం, ఆగస్టు 25 ప్రభాతవార్త



సిఎం చంద్రబాబునాయుడు ఆదేశాలతో కుప్పం నియోజకవర్గంలో ఉన్న ప్రజలకు కంటి వెలుగు కార్యక్రమం ఓ వరంగా నిర్వహిస్తున్నట్లు కడ పిడి వికాస్ మర్మత్ పేర్కొన్నారు. ఆదివారం రాళ్లబూదుగూరు హైస్కూల్‌లో ఉచిత కంటి వైద్య పరీక్ష శిబిరాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు ఉచిత కంటి పరీక్షలు జరిపిఅవసరమైన వారికి ఆపరేషన్లు చేయడం, కంటి అద్దాలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈసందర్భంగా 39వ జాతీయ నేత్రదాన పక్షోత్సవాల గోడపత్రికలను ఆవిష్కరించారు. మొత్తం 525మందికి కంటి పరీక్షలు నిర్వహించి 91మందిని ఆపరేషన్లకు ఎంపిక చేశారు. 352మందికి కంటి అద్దాలు అందించనున్నారు. కార్యక్రమంలో డిఎంహెచ్ఒ ప్రభావతి, డిసిహెచ్ఎస్ శ్రీనివాస్, డిఐఒ హనుమంతరావు, తహశీల్దార్ శివయ్య, ఎంపిడిఒ కుమార్, డా॥ అర్పిత, డా॥ శివకుమారి, డా॥ ఉషారాణి, డా॥ యశ్వంత్, సర్పంచులు లక్ష్మి మురుగేష్, బాలకృష్ణ, స్థానిక నేతలు మణి, బసవరాజు, జయరాజ్, వాజిద్, మురళి, కార్యదర్శి వనిత, విఆర్వో రామిరెడ్డి పాల్గొన్నారు.

## మహిళల ఆర్థికబలోపేతమే ప్రభుత్వ లక్ష్యం

వి.కోట, ఆగస్టు 25 ప్రభాతవార్త



మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని మండల టిడిపి అధ్యక్షుడు రంగనాథ్ పేర్కొన్నారు. ఆదివారం స్థానికంగా జరిగిన లక్పతి దీదీ వందరోజుల కార్యక్రమం లో ఆయన పాల్గొని ప్రస ంగించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలు చిన్న, మధ్య తరహా పరిశ్రమల ఏర్పాటుకు ముందుకు వస్తే వివిధ పథకాల్లో రాయితీతో లబ్ది కలిగిస్తాయ న్నారు. ఆవులు, మేకలు, గొర్రెలు, కోళ్ల పెంపకం పరిశ్రమలు ఏర్పాటుచేసుకుంటే ఆర్థికంగా బలోపేతం చెందే అవకాశ ం ఉందని ఆర్‌డిఎస్ సంస్థ అధ్యక్షుడు చౌడప్ప పేర్కొన్నారు. మహిళలు అందివచ్చిన అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో నేతలు రాంబాబు, ఈశ్వర్, శివ, దామోదర్, వెలుగు సిబ్బంది నాగరాజు, సంఘమిత్రలు, మహిళలు పాల్గొన్నారు.

## నేడు కాణిపాకంలో శ్రీకృష్ణాష్టమి గోపూజ

**కాణిపాకం, ఆగస్టు 25 ప్రభాతవార్త:** కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయక స్వామివారి దేవస్థానంలో సోమవారం శ్రీకృష్ణాష్టమి సందర్భంగా గోపూజ కార్యక్రమం నిర వ్రహించనున్నట్లు ఆలయ ఈఓ కె.వాణి తెలిపారు. స్థానిక దేవస్థానం గోశాలలో ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 10 గంటల వరకు గోపూజ కార్యక్రమంను నిర్వహించనున్నట్లు తెలిపారు.

## మహిళల జీవనోపాధిని పెంపొందించేందుకే లక్‌పతి దీదీ పథకం

సదుం, ఆగస్టు 25 ప్రభాతవార్త



మహిళలు ఆర్థిక స్వాలంబన, ఆర్థిక స్వాతంత్ర్యం సాధించేందుకు లక్‌పతిదీదీ పథకం ఎంతగానో ఉపయోగ పడుతుందని ఏపీఎం హరిప్రసాద్ అన్నారు. ఆదివారం సదుం మండల వెలుగు కార్యాలయంలో జరిగిన లక్‌పతిదీదీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. పలువురు లబ్దిదారులకు పత్రాలను పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ కుటుంబ అభివృద్ధికి మహిళలే ముఖ్యమని మహిళలు స్వావలంబన కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయన్నారు. మహిళలు జీవనోపాధిని కుటుంబలను ఆర్థికంగా పెంపొందించుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో సీసీలు, సంఘమిత్రలు,సీఆర్పీలు పాల్గొన్నారు.

## మహిళల ఆర్థిక ఎదుగుదలే లక్ష్యం

గుడిపాల, ఆగస్టు 25 ప్రభాతవార్త:



స్వయం సహాయక మహిళల ఆర్థిక ఎదుగుదల ముఖ్యమని ఎంపిటిసి హరిప్రసాద్ విజయలక్ష్మీ, వెలుగు ఎపిఎం సుధారాణిలు పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోడి ఆదివారం మహారాష్ట్రలో లక్ ఫర్ దిది కార్యక్రమంను లాంఛనంగా ప్రారంభించగా ఈ కార్యక్రమం లో భాగంగా మండలంలో వెలుగు ఆధ్వర్యంలో స్వయం సహాయక సంఘాల మహిళలకు అవగాహన కల్పించారు. ఎపిఎం సుధారాణి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసే దిశగా ప్రధాని నరేంద్రమోడి ఈ కార్యక్రమంకు శ్రీకారం చుట్టారన్నారు. ఈ సందర్భంగా మహిళలకు ఎంపిటిసీ విజయలక్ష్మీ సర్టిఫికేట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో సిసి లోకనాథరెడ్డి, సంఘమిత్రలు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## యువత క్రీడాస్ఫూర్తితో ముందుకుసాగాలి

### – తెదేపా ఇన్‌చార్జ్ పిఎస్ మునిరత్నం

కుప్పం, ఆగస్టు 25 ప్రభాతవార్త



యువత క్రీడాస్ఫూర్తితో ముందుకుసాగాలని కుప్పం తెదేపా ఇన్‌చార్జ్ పిఎస్ మునిరత్నం పేర్కొన్నారు. స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో ఎన్‌పిఎల్ క్రికెట్ టోర్నీ ఆదివారం ముగిసింది. ఈసందర్భంగా విజేతలుగా నిలిచిన జల్సా బాయ్స్ జట్టుకు రూ 31111ల నగదు బహుమతిని అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ స్టేడియంను మున్ముందు మరింత ఆధునీకరించి క్రీడాకారులకు అందుబాటులో తెస్తామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర నేత గోపీనాథ్, మాజీ ఎంసి చైర్మన్ సత్యేంద్రశేఖర్, కౌన్సిలర్ సోమశేఖర్, నేతలు మంజునాథ్, చెక్కునత్తం మణి, జెకె సంతోష్, అప్పు, ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్‌డి ఆస్పత్రిచే 230మందికి ఉచిత వైద్య సేవలు

కుప్పంరూరల్, ఆగస్టు 25 ప్రభాతవార్త

మండలంలోని ఎర్రమన్నుగుంతలులో ఆదివారం బిఆర్‌డి మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించినట్లు ఆస్పత్రి ఛైర్మన్ డా॥ బిఆర్ సురేష్‌బాబు తెలిపారు. 230మందికి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులు, మాత్రలు పంపిణీ చేశారు. గ్రామీణ ప్రాంత ప్రజల ఆరోగ్యంపై తాము ప్రత్యేక దృష్టి సారించి ఈ వైద్య శిబిరాన్ని కార్పోరేట్ స్థాయిలో నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో గైనకాలజిస్ట్ డా॥ హరిత మండవ, డా॥ హేమంత్‌నాయుడు, డెంటిస్ట్ డా॥ ప్రసాద్, సర్పంచ్ రాజేంద్రన్, మాజీ సర్పంచ్ సంజీవరాజులు నాయుడు, ఎన్‌ఆర్‌ఐ టీమ్ సంపత్, వేలు, సుబ్రమణ్యం, రంజిత్, శరత్, జయసూర్య పాల్గొన్నారు.

## ఇంటిపై కిరాయి గుండాలతో దాడి

శ్రీరంగరాజపురం, ఆగస్టు 25 ప్రభాతవార్త:

మండలంలోని గంగమ్మ గుడి సమీపంలో శుక్రవారం సాయంత్రం ప్రసాద్‌బాబు ఇంటిపై అరిమాకులపల్లి గ్రామంకు చెందిన గుణశేఖర్‌నాయుడు పది మంది కిరాయి గుండాలతో కలిసి దాడికి ప్రసాద్‌బాబును హత్య చేయడానికి ప్రయత్నించాడు. ఈ క్రమంలో గుణశేఖర్ తనతో వచ్చిన కిరాయి గుండాలతో కలిసి ప్రసాద్‌బాబు చేతులు వెనక్కి పట్టుకుని సెల్‌ఫోన్ తీసుకుని చంపుతానని బెదిరించాడు. అలాగే గుణశేఖర్‌నాయుడుతో పాటు వచ్చిన కిరాయి గుండాలు తమ వద్ద వున్న ఇనున రాడ్లతో ప్రసాద్ బాబు ఇంటి కిటికిలపై దాడి చేసి విరిచేశారు. ఇంటి తలుపులు, విద్యుత్ మీటర్లను ధ్వంసం చేశారు.

# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

## మహిళలను లఖపతి దీదీతో లక్షాధికారులు చేయడమే లక్ష్యం

వెదురుకుప్పం, ఆగస్టు 25ప్రభాతవార్త :



డ్వాక్రా మహిళలను లక్షధికారులు చేయడమే లక్ష్యంగా లఖపతి దీదీ కార్యక్రమంను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రూపొందించారని మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు కామసాని లోకనాధ రెడ్డిపేర్కొన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయంలలో లఖపతి దీదీ కార్యక్రమం పై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ డ్వాక్రా మహిళలను లక్షదీకారులను చేయడం కొరకు ప్రత్యేకించి కార్యక్రమం రూపకల్పన చేశారని చెప్పారు. మహిళ సాధికారిత, ఆర్థికంగా స్వయం సంవృద్ధి చేయడం కొరకు మహిళలు ఎంచుకున్న రంగంలో శిక్షణను ఇప్పించి వారికి బ్యాంకు ద్వారా రుణాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. మెగా చెక్కును సమావేశంలో డ్వాక్రా మహిళలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ టీడీపీ కార్యదర్శి మోహన్ మురళి, నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షులు గురసాల కిషన్ చంద్, ఎపియం కవిత, నాయకులు బట్టే చాణిక్య ప్రతాప్, బాబు రెడ్డి, బాబు నాయుడు, శ్రీనాథ్ రెడ్డి, హనుమంత రెడ్డి, సిసిలు, సంఘమిత్రాలు, పెద్దసంఖ్యలో మహిళ సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పదవి ఏదైనా బాధ్యతగా చేస్తా

### –నారాను కలసిన ఎస్కేఆర్ కుటుంబం

చౌడేపల్లి, ఆగస్టు 25 ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశిస్తే ఏ పదవినయినా బాధ్యతగా చేస్తానని బోయ కొండ మాజీ ఛేర్మన్ ఎస్.కె.వెంకట్రమణారెడ్డి అన్నా రు. తన మనువడు హరిరుద్రాంశరెడ్డి తొలి పుట్టిన రోజు సందర్భంగా హైదరాబాదులోని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నివాసంలో ఎస్కేఆర్ కుటుంబం కలసింది. ఎస్కేఆర్ తనయుడు రాజశేఖర్‌రెడ్డి, కోడలు స్నేహారెడ్డిల వివాహ మహోత్సవానికి అప్పట్లో నారా చంద్రబాబు నాయుడు హాజరయ్యారు. ప్రస్తుతం వారి సంతానం హరిరుద్రాంశరెడ్డి తొలి జన్మదినం సందర్భంగా ఆయన ఆశీస్సులు అందుకొన్నాడని ఎస్కేఆర్ తెలిపారు. ఎల్లప్పుడూ తన కుటుంబం నారా వారి ఆశయాలకు తగ్గట్టుగా పనిచేస్తామన్నారు. దేవాలయాల అభివృద్ధి తన ధ్యేయమనీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆ దిశగా తనకు ఏ బాధ్యతలిచ్చినా శక్తి వంచన లేకుండా పనిచే స్తానని ఎస్కేఆర్ తెలిపారు. సనాతన ధర్మ అవార్డు గ్రహీత రతీదేవిరమణారెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, స్నేహారెడ్డి, హరిరుద్రాంశరెడ్డిలు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును కలసి ఆశీర్వాదం పొందిన వారిలో వున్నారు.

## మాన్యం భూమిలో ఆక్రమణలు తొలగింపు

### –గోసలకురపల్లి వద్ద స్వల్ప ఉద్రిక్తత

చౌడేపల్లి, ఆగస్టు 25 ప్రభాతవార్త



చౌడేపల్ల పరిధిలోని గోసలకురపల్లిలో గల కాశీవిశ్వేశ్వ రస్వామి ఆయల మాన్యం భూమిలో అధికారులు ఆక్ర ˆమణలను తొలగించారు. ఈక్రమంలో గోసలకు రపల్లి వద్ద స్వల్ప ఉద్రిక్త వాతావరణం నెలకొనింది. మాన్యం భూమిలోని సర్వేనంబర్ 156-4లో గల 11ఎకరాల లీజుకోసం ఈనెల 22న దేవాదాయ ధర్మాదాయశాఖాధికారులు వేలం పాట నిర్వహించేందకు వచ్చారు. అయితే గ్రామానికి చెందిన పెద్దలు, వేలం పాటదారులతో కలసి డాక్టర్ మమేష్‌బాబు 11ఎకారాల్లో గల ఆక్రమణలను తొలగించి వేలం పాట పెట్టాలని అడ్డుకొన్నారు. దీంతో పుంగనూరు గ్రూప్ టెంపుల్స్ ఇఓ కమలాకర్ వాయిదా వేసారు. ఈ క్రమంలో ఆదివారం అధికారులు ఆక్రమణలు తొలగించే విధంగా చర్యలు చేపట్టారు. 11ఎకరాల్లోని న్యాయస్థానంలో వున్న 53మందికి చెందిన ఇళ్ల జోలికి వెళ్ళకుండా తక్కిన ఆక్రమణలను జెసిబి సాయంతో తొలగిస్తున్నట్లు ఇఓ కమలాకర్ తెలిపారు. అయితే గత 40యేళ్ళుగా నివాసాల కోసం స్థలాలను కల్గివున్నామనీ, ఫలసాయం చెట్లను సైతం తొలగించడం అన్యాయమని కొందరు అధికారులను నిలదీశారు. అక్కడే వున్న డాక్టర్ మహేష్‌బాబు మరికొందరు దేవస్థానం స్థలంలో ఎలాంటి ఆక్రమణలు జరగరాదని వారిని అడ్డుకోగా కొంతసేపు స్వల్ప ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. పోలీసులు రంగ ప్రవేశం చేసి సద్దుమణిగించారు. కాగాదేవునిమాన్యంభూమిలో ఇళ్లను నిర్మించుకొన్న 53మందికి చెందిన వివాదం ఎండోమెంట్ ట్రిబ్యునల్ కేసు నడుస్తోందనీ, వాటిని విడిచిపెట్టి తక్కిన వాటిని తొలగిస్తున్నామని ఇఓ కమలాకర్ స్పష్టం చేసారు.

## గణనాధుని సన్నిధిలో నరసన్నపేట ఎమ్మెల్యే

**కాణిపాకం, ఆగస్టు 25 ప్రభాతవార్త:** శ్రీకాకుళం జిల్లా నరసన్నపేట ఎమ్మెల్యే బి.రమణమూర్తి ఆదివారం కుటుంబసమేతంగా కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ దర్శనార్థం వచ్చిన వారికి ఆలయ సూపరెండెంట్ శ్రీధర్‌బాబు, అర్చకులు ఆలయ మర్యాదలతో రాజగోపురం వద్ద ఘనంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం వారు స్వామివారి సేవలో పాల్గొని ప్రత్యేకపూజలు నిర్వహించారు.

# గూడూరు డివిజన్

గూడూరు, సూళ్లూరుపేట, వెంకటగిరి నియోజకవర్గాలు

## కోగిలిలో మెగా రక్తదాన శిబిరం

చిట్టమూరు, ఆగస్టు 25 ప్రభాతవార్త



చిట్టమూరు మండలం కోగిలి దళితవాడలో జనసేన నాయకులు ఎంబేటి ప్రవీణ్, కుదురు రాము ఆధ్వర్యంలో విద్యా ఫౌండేషన్ సౌజన్యంతో నోవా బ్లడ్ బ్యాంకు వారి సహాయ సహకారాలతో సెప్టెంబర్ 2వ తేదీన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పుట్టిన సందర్భంగా ఆదివారం మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. చిట్టమూరు టీడీపీ మండల అధ్యక్షులు గణపర్తి కిషోర్‌నాయుడు చేతుల మీదుగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. సెప్టెంబర్ 2వ తేదీన జనసేన అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా కోగిలి గ్రామంలో ముందస్తుగా జనసేన పార్టీ నాయకులు, అభిమానులు జనసేన జిల్లా నాయకులను ప్రత్యేక ఆహ్వానితులుగా ఆహ్వానించి రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమానికి ముందుగా కిషోర్‌నాయుడు, చిట్టమూరు ఎస్ఐ చినబలరామయ్య తదితరులు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా గణపర్తి కిషోర్‌నాయుడు మాట్లాడుతూ కోగిలి గ్రామంలోని యువకులు అందరినీ కలుపుకొని ఉత్సాహంతో ముందుకొచ్చి రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందన్నారు. జనసైనికులు నిజంగానే పవన్ కల్యాణ్ మాట జవదాటక నిజమైన సైనికుల్లా పనిచేయడం క్రమశిక్షణకు నిదర్శనమని, కూటమి ప్రభుత్వంలో పవన్ కళ్యాణ్ అభివృద్ధే ధ్యేయంగా ముందుకు సాగుతున్నారని అన్నారు. జనసైనికులు కూటమి ప్రభుత్వంతో కలిసి పనిచేసి మండలాన్ని అభివృద్ధి చేసుకోవడానికి ముందుంటానని ఆయన అన్నారు. అనంతరం జనసేన జిల్లా నాయకులు గోని మల్లికార్జున యాదవ్, జిల్లా అధికార ప్రతినిధి కృష్ణారెడ్డి, గూడూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ నయం, జనసేన కోర్ కమిటీ సభ్యులు శ్రీపతి రాములు తదితరులు జనసేనికులతో కలిసి కేక్ కట్ చేశారు. వారు మాట్లాడుతూ తమ నాయకులు పవన్ కళ్యాణ్ గ్రామాల నుంచే అభివృద్ధిని ప్రజల ముందుకు తీసుకెళ్లాలన్న ఉద్దేశంతో ఆగస్టు 23న రాష్ట్రంలోని అన్ని పంచాయతీల్లో ఒకేరోజు గ్రామసభలు నిర్వహించడం మరచిపోలేని సంఘటన అన్నారు. అలాంటి నాయకుడి పుట్టిన రోజు సందర్భంగా యువకులు ముందస్తుగా కోగిలి గ్రామంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర యువత కార్యదర్శి కామిరెడ్డి సునీల్‌కుమార్‌రెడ్డి, మైనార్టీ నాయకులు రషీద్‌బాషా, కమతం చెంగయ్య, ఎర్రమతి నవీన్, బట్ట నాగేంద్ర, హేమంత్, ఉదయ్, ఆల్తాఫ్, శ్రావణ్, ఆప్రోజ్, శివ, పారిచర్ల మహేంద్ర, రాజేష్, బ్రమ్మి, నవీన్, జనసేన, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## మహిళలు ఆర్దికంగా అభివృద్ధి చెందాలి

కోట,ఆగస్టు 25 ప్రభాతవార్త



భారత ప్రధాని నరేంద్ర మోదీ ఆశయ సాధనంలో ప్రతి మహిళ అభివృద్ధి సాధించే దిశగా ముందుకు పోవాలని కూటమి నాయకులు, రాష్ట్ర భాజపా కార్యవర్గ సభ్యులు పనబాక కోటీశ్వరరావు, మండల తెదేపా అధ్యక్షులు, ఎం.సర్వోత్తంరెడ్డి లు అన్నారు.ఆదివారం స్దానిక ఐకెపి కార్యాలయాంలో కేంద్ర గ్రామీణ అభివృద్ది శాఖ అధ్వర్యంలో చేపట్టిన లక్ పతి, డీడి.స్ కార్యక్రమం నిర్వహించారు.మొదటి విడతగా ఎంపిక అయిన లక్‌పతిడీడి. స్,సీఆర్పీలకు శిక్షణ కార్యక్రమం, ప్రశంసా పత్రాలు పంపిణి చేశారు. ఈ సందర్భంగా కోటీశ్వరరావు మాట్లడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పధకాలు 95 శాతం కేంద్రం నిధులతోనే అమలు అవుతున్నాయన్నారు.ప్రతి మహిళ సంక్షేమ పధకాలను చక్కగా ఉపయోగించుకుని లక్షాదికారి కావాలని ఆయన కోరారు.అనంతరం మండల తెదేపా అధ్యక్షలు సర్వోత్తం రెడ్డి మాట్లడుతూ పోదుపు లక్ష్మీ పదకాన్ని 2002 లో సీఎంగా చంద్రబాబు అమలు చేశారని చెప్పారు. అనంతరం ఎపిఎం రత్నయ్య మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసే సంక్షేమ పధకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటీసీసభ్యులు దాసరి కోటయ్య, తెదేపా నాయకులు నెల్లూరు మోహన్ రెడ్డి, భాజపా, మండల శాఖ అధ్యక్షులు, డా.సారంగం రమేష్‌బాబు, మహిళా అధ్యక్షరాలు కిల్లా మంగమ్మ, సిసిలు,భాస్కర్,శ్రీకాంత్,ప్రసాద్,క్రిష్ణమ్మ, శంకరయ్య,తదితరులు పాల్గొన్నారు.

## 27 నుంచి అన్ని పాఠశాలల్లో పరీక్షలు

కోట,ఆగస్టు 25 ప్రభాతవార్త

కోట మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో 6 నుంచి 10 వ తరగతి విద్యార్థులకు ఈ నెల 27 నుంచి సెల్ఫ్ అసెస్‌మెంట్ పేపర్ 1 పరీక్షలు నిర్వహించనున్నట్లు ఎఇంఒ మస్తానయ్య తెలిపారు. ఆయన ఆదివారం కోటలో విలేఖర్లుతో మాట్లాడుతూ 27న ఓఎస్ఎస్సీ, 28న తెలుగు,30,హిందీ, 31 ఆంగ్లం, సెప్టెంబరు 2 న గణితం, 3న సామాన్య శాస్త్రం, 4న సాంఘిక శాస్త్రం, పరీక్షలుంటాయని వివరించారు.

## టిసిఎల్ ప్రారంభించిన ఎమ్మెల్యే

గూడూరు, ఆగస్టు 25, ప్రభాతవార్త



గూడూరు పట్టణంలోని అల్లూరి ఆదిశేషరెడ్డి ప్రభుత్వ స్టేడియం నందు ప్రగతి సేవా సంస్థ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి టిసిఎల్ టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా గూడూరు శాసన సభ్యులు డాక్టర్ పాశిం సునీల్ కుమార్ మాట్లాడుతూ గత ఆరు సంవత్సరాలుగా నిర్వరామంగా ప్రగతి సేవా సంస్థ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు టోర్నమెంట్ నిర్వహిస్తున్నారని తెలిపారు. అదే విధంగా ఆరు జట్టుతో ప్రారంభమై నేడు 19 జట్టు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం ప్రగతి సేవా సంస్థ అధ్యక్షుడు కడివేటి చంద్రశేఖర్‌ని అభినందించారు. అదే విధంగా ప్రగతి సేవా సంస్థ అధ్యక్షులు కడివేటి చంద్రశేఖర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా గూడూరు నియోజకవర్గంలో ఉపాధ్యాయులకు టోర్నమెంట్ నిర్వహిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శ నెలబల్లి భాస్కర్ రెడ్డి, జన విజ్ఞాన వేదిక అధ్యక్షులు వేగూరు రాజేంద్ర ప్రసాద్, సురేష్ రెడ్డి, అబ్దుల్ రహీం, మునిభాస్కర్, పిడి కరముల్లా, ఉపాధ్యాయులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## మెగా ఉచిత రక్తదాన శిబిరం

గూడూరు, ఆగస్టు 25, ప్రభాతవార్త



డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ జన్మదినోత్సవ వారోత్సవాల్లో భాగంగా ఆదివారం గూడూరు జనసేన పార్టీ కార్యాలయంలో రెడ్ క్రెస్ సౌజన్యంతో భారీ రక్తదాన శిభిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జన్మదిన వారోత్సవాల్లో భాగంగా ఈ నెల 25వ తేది నుంచి సెప్టెంబర్ 2వ తేది వరకు రక్తదాన శిభిరాలు, అన్నదానం, మొక్కలు పంపిణీ లాంటి సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ ఏడాది డిప్యూటీ సిఎం హోదాలో పవన్ కళ్యాణ్ జన్మదినాన్ని జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. రక్తదానం పై అపోహాలు వీడి ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలని, జనసైనికులు, నాయకులు సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.పీటసీ మోహన్, జనసేన నాయకులు భాస్కర్, శివ, నాగార్జున, మనోజ్ పాల్గొన్నారు.

## పర్యావరణం కాపాడుకుందాం..

### మొక్కలు నాటిన విద్యార్థులు

గూడూరు, ఆగస్టు 25, ప్రభాతవార్త



గూడూరు పట్టణంలోని డిఆర్‌డబ్ల్యూ కళాశాలలో అంతరిక్ష దినోత్సవ వారోత్సవాలు ఆదివారం ఘనంగా ముగిశాయి. ఈ వారోత్సవాల్లో ఏర్పాటు చేసిన అంతరిక్ష విశేషాల చిత్ర ప్రదర్శన ఫోటో ఎగ్జిబిషన్ మూడు రోజుల పాటు ఆసక్తికరంగా సాగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన అంతరిక్షంలో మోడితో సెల్ఫీ కౌంటర్ విద్యార్థులను విశేషంగా ఆకర్షించింది. ప్రతి ఒక్కరూ సెల్ఫీ దిగేందుకు ఆసక్తి చూపించారు. శాస్త్రవేత్తల ఛాయా చిత్రాలతో సాగిన ర్యాలీ భారతదేశ విజయాన్ని కళ్ళకు కట్టింది. గూడూరు శాసన సభ్యులు మున్సిపల్ కమిషనర్ సహా కార్యక్రమానికి హాజరైన పలువురు ప్రముఖులు నిర్వాహకులను ప్రశంసించారు. విద్యార్థులకు శాస్త్ర సాంకేతిక అంశాల పట్ల అవగాహన కల్పించే విధంగా ప్రదర్శనను ఏర్పాటు చేయటం పట్ల, అభినందలు తెలియజేశారు. ఎన్నో సందేహాలు తీరాయన్నారు. మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా వారిలో మరింత అవగాహన పెంచుతుందన్నారు. ఈ స్ఫూర్తి వారి భవిష్యత్తుకు చక్కని బాటలు వేస్తుందన్నారు.కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తిని ఢీకొన్న వాహనం పట్టివేత

కోట, ఆగస్టు 25 ప్రభాతవార్త

కోట మండలం కేశవరం గ్రామ పంచాయతీలోని కొండుగుంట రహదారి మలుపు వద్ద గుర్తుతెలియని వాహనం ద్విచక్ర వాహనాన్ని డీకొన్న సంఘటనలో వాకాడు మండలం నెల్లిపూడికి చెందిన గోపాలయ్య అనే వ్యక్తి మృతిచెందిన విషయం తెలిసిందే. అయితే ఆ గుర్తుతెలియని వాహనం బైక్‌ని ఢీకొట్టి ఆగకుండా వెళ్లిపోయింది. ఎస్ఐ పవన్‌కుమార్ సిసి ఫుటేజ్‌ల ఆధారంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి ప్రమాదానికి కారణ మినీ లారీని గుర్తించి, ఆదివారం కోట పోలీసుస్టేషన్‌లో స్వాధీనం చేసుకున్నారు.

## క్రీడా పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతి ప్రదానం

చిల్లకూరు, ఆగస్టు 25, ప్రభాతవార్త



మండల పరిధిలోని మోమిడి గ్రామంలో గత నెల రోజుల నుండి శశి కుమార్, శేషేంద్ర జ్ఞాపకార్థంతో గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ ప్రముఖ పారిశ్రామికవేత్త తానంకి నానాజీల సలహాల మేరకు మోమిడి గ్రామ పెద్దలు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మేఘనూరు వెంకట కృష్ణయ్య ఆధ్వర్యంలో జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు నిర్వహించడం జరిగింది. ఆదివారం వెంకటాచలం మండలంలోని గుర్రోవారిపాలెం, మోమిడి జట్టుకి ఫైనల్ పోటీలు నిర్వహించగా గుర్రోవారిపాలెం జట్టు కప్పును కైవసం చేసుకుంది. దీంతో పాటు 40 వేల రూపాయిలు చెక్కును దాత మేఘనూరు వెంకట కృష్ణయ్య చేతుల మీదుగా అందుకోవడం జరిగింది. రన్నర్‌గా మోమిడి జట్టుకి 20 వేల రూపాయిలు చెక్కు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్‌కె జిలాని, ఈదురు సుబ్రమణ్యం, నెల్లిపూడి సుబ్రమణ్యం, నెల్లిపూడి కార్తీక్, దారా శివ, మోమిడి క్రికెట్ యువత పాల్గొన్నారు.

## పరిశోధనపై విద్యార్థులకు అవగాహన అవసరం

### :-కేవికే విజ్ఞాన కేంద్రం ప్రిన్సిపాల్ శాస్త్రవేత్త డాక్టర్ బిజి రాజులు

వెంకటగిరిరూరల్ ఆగస్టు 25 ప్రభాతవార్త:



ఉద్యానవన సాగుపై హార్టికల్చర్ విద్యార్థులకు అవగాహన ఎంతో ఆవసరం అని పెరియవరం కృషి విజ్ఞాన కేంద్రం ప్రిన్సిపాల్ శాస్త్రవేత్త డాక్టర్ బిజి రాజులు తెలిపారు.ఆదివారం విద్యార్థినీ విద్యార్థులకు పలు సూచనలు సలహాలతోపాటు రైతులకు ఉద్యాన వన సాగులో ఇవ్వవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు

## ఆరూరు ఎంపిటిసి మాటలు హాస్యాస్పదం

### – వైసీపీ నాయకులు దేవారెడ్డి సుధాకర్‌రెడ్డి

చిట్టమూరు, ఆగస్టు 25 ప్రభాతవార్త



ఆరూరు పంచాయతీలో మండల పరిషత్ గ్రాంట్ నుంచి తనకు ఏ విధమైన సహాయ సహకారాలు అందడం లేదన్నది అవాస్తవమని ఆరూరు గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు దేవారెడ్డి సుధాకర్‌రెడ్డి ఆరోపించారు. గత వైసీపీ ప్రభుత్వంలో అన్ని గ్రామాల్లో అభివృద్ధికి ఎవరూ ఆటంకపరచలేదని ఆయన తెలియజేశారు. అయితే శనివారం జరిగిన విలేఖరుల సమావేశంలో ఆరూరు ఎంపిటిసి సభ్యురాలు, సోదరి భార్గవి తాను ఎన్నో మార్లు రోడ్ల కోసం అడుగుతున్నప్పటికీ గత వైసీపీ ప్రభుత్వంలోని మండల పరిషత్ అధ్యక్షురాలు మంజూరు చేయకపోవడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. అయితే సర్పంచ్ తీర్మానం లేకపోవడంతోనే ఆరూరు గ్రామానికి నిధులు మంజూరు చేయలేదని వారు ఈ సందర్భంగా గుర్తు చేశారు. పార్టీలకు అతీతంగా గ్రామాలను అభివృద్ధి చేసుకోవాల్సిన ప్రజాప్రతినిధులైన తాము ఒకరిపై ఒకరు నిందారోపణలు మాని అభివృద్ధి వైపు కృషి చేస్తే సహకరిస్తామని ఆరూరు గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు దేవారెడ్డి సుధాకర్‌రెడ్డి తెలియజేశారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో ఆరూరు గ్రామానికి చెందిన సర్పంచ్, ఎంపిటిసిలు వారే కావడంతో అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తే తాము సంతోషిస్తామని ఈ సందర్భంగా తెలిపారు.

## పెళ్లకూరు చాగణం లలితమ్మ భాస్కర రావు

### మెమోరియల్ ట్రస్ట్‌చే ఉచిత కంటి వైద్య శిబిరం

గూడూరు, ఆగస్టు 25, ప్రభాతవార్త



పెళ్లకూరు చాగణం లలితమ్మ భాస్కర రావు మెమోరియల్ ట్రస్ట్‌చే ఉచిత కంటి వైద్య శిభిరం ఆదివారం తిరుపతి శ్రీ వెంకటేశ్వర అరవింద్ నేత్రాలయం సహకారంతో గూడూరు టౌన్ హాల్‌లో ఏర్పాటు చేశామని మేనేజింగ్ డైరెక్టర్ చాగణం గౌరి శంకర్, సీఈవో సీతారామ నాయుడు ఆదివారం విలేకరుల సమావేశంలో తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆరోగ్య సమస్యలకు సీనియర్ కంటి వైద్య నిపుణులైన అనుభవం గల స్పెషలిస్ట్ డాక్టర్ కీర్తన, డాక్టర్ దీప్తి వారి బృందం ఆధ్వర్యంలో 130 మందికి పరీక్షలను ఉచితంగా నిర్వహించి 53 మందికి ఉచితంగా మందులు పంపిణీ 30 రోగులకు ఉచిత కంటి అద్దాలు, 47 మందికి ఉచితంగా ఆపరేషన్‌లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ఏఓ కృష్ణ గల్లా, అరవింద్ నేత్రాలయ సిబ్బంది దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

## బ్లూమింగ్ బడ్స్‌లో కృష్ణాష్టమి వేడుకలు

చంద్రగిరి, ఆగస్టు 25 ప్రభాతవార్త:



స్థానిక ఆర్.ఎఫ్.రోడ్డులోని బ్లూమింగ్ బడ్స్‌లో ఆదివారం శ్రీకృష్ణాష్టమి వేడుకలు అట్టహాసంగా నిర్వహించారు. ఇందులో భాగంగా పాఠశాల ఆవరణలో చక్కటి పుష్ప పందిరిని అలంకరించి అందులో పుష్పాలతో శ్రీకృష్ణ ప్రతిమను అమర్చి ప్రత్యేక పూజలు చేశారు. విద్యార్థులు శ్రీకృష్ణ వేషధారణలతో ఆకట్టుకున్నారు. విద్యార్థినులు గోపికలై కృష్ణాష్టమి వేడుకలలో అలరించారు. విద్యార్థినీ విద్యార్థులు రాధ కృష్ణ కంసుడు వేషధారణలతో ప్రదర్శించిన పౌరాణిక నాటకం ఆహుతులను అబ్బురపరచింది. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ బి.హితేంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ యావత్ జగతికి భగవద్గీత ద్వారా మంచిని బోధించిన జగద్గురువు శ్రీకృష్ణుడు అన్నారు. కేవలం కంసుడి సంహారం కోసమే కాకుండా ధర్మ సంస్థాపనకై అవతరించిన అవరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీచర్లు, పేరెంట్స్, తదితరులు పాల్గొన్నారు.

## అలరించిన దుర్యోధన వధ

రామచంద్రాపురం, ఆగస్టు 25 ప్రభాతవార్త:



ఎన్ఆర్ కమ్మపల్లి, సి.రామపురంలో జరుగుతున్న మహాభారత ఉత్సవాలలో భాగంగా ఆదివారం దుర్యోధన వధ నాటకం ఆహుతులను అలరించింది. ఎన్ఆర్ కమ్మపల్లిలో భీమసేనుడుగా అశోక్, దుర్యోధనుడు బొమ్మేపల్లి కిరణ్, సి.రామాపురంలో భీముడుగా కొట్టే వేణునాథం రెడ్డి, దుర్యోధనుడుగా యుగంధర్ అద్భుత ప్రదర్శనలు ఇచ్చారు. దుర్యోధనుడు యుద్ధంలో సర్వం కోల్పోయి ప్రాణ భయంతో గంగమడుగులో దాక్కోవడం, తన రెచ్చగొట్టే వ్యాఖ్యలతో భీమసేనుడు మడుగు నుండి దుర్యోధనుడిని బయటకు రప్పించడం వారిరువురి మధ్య భయంకర యుద్ధం జరగడం, భీముడు తన గధాయుధంతో దుర్యోధనుడి తొడలు విరగ్గొట్టి హతమార్చడంతో ఘట్టం ముగిసంది. భక్తిశ్రద్ధలతో అగ్నిగుంధ ప్రవంఏశంసి.రామాపురం, ఎన్ఆర్ కమ్మపల్లిలో జరుగుతున్న మహాభారత ఉత్సవాలలో చివరి రోజు ఆదివారం భక్తులు అమ్మవారి కంకణదారులై భక్తిశ్రద్ధలతో అగ్నిగుంధ ప్రవేశం చేశారు. అమ్మవారి కంకణదాకరులైన భక్తులు వేపకొమ్మలు చేతబట్టి 7 బావులలో సాన్నమాచరించి ఆలయానికి చేరుకున్నారు. ఆలయ పూజారి హరి ఆచ్చారి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అగ్నిగుంధం వద్దకు తీసుకువచ్చారు. భక్తుల సమక్షంలో అగ్నిగుంధంలోని నిప్పులతో అమ్మవారికి వడిమాలను కట్టారు. అనంతరం అగ్నిగుంధానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూల బంతిని గుంధంలో వేసి గోవింద నామస్మరణల నడుమ భక్తులు అమ్మవారితో కలసి అగ్నిగుంధ ప్రవేశం చేశారు.

## స్త్రీజాతి సంరక్షణకు సమాజం నడుం బిగించాలి..!

హర్ గర్ తిరంగ .. ప్రదాని మోడీ నినాదం
హర్ గర్ సురక్ష .. ఇది "స్టూడెంట్ నేషన్" స్వర నినాదం, ప్రతి ఆడపిల్లకు ప్రభుత్వం రక్షణ .. విద్యార్థి దశ నుండి అవగాహన అర్బన్ హాట్ ఆకట్టుకున్న సామాజిక ప్రదర్శన



తిరుపతి, ఆగస్టు 25 ప్రభాతవార్త:

దేశంలోని స్త్రీ జాతి సంరక్షణకు సమాజంలోని ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని "ఉయ్ స్టూడెంట్ నేషన్" వాలంటీర్స్ పిలుపునిచ్చారు. కోల్‌కత్తాలోని అజికర్ ఆసుపత్రిలో జూనియర్ డాక్టర్‌పై జరిగిన అత్యాచారం, దారుణ హత్యతో పాటు సమాజంలో స్త్రీల పట్ల జరుగుతున్న అన్యాయాలను నిరశిస్తూ అన్నమాచార్య ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు "స్టూడెంట్ నేషన్" వాలంటీర్స్ ఆధ్వర్యంలో ఆదివారం అర్బన్ హాట్‌లో ప్రత్యేక ప్రదర్శన చేశారు. భారత ప్రదాని నినదించిన హర్ గర్ తిరంగాతో సమానంగా హర్ గర్ సురక్షను పాటించాలనే స్వర నినాదాన్ని బలంగా వినిపించారు. ఇంట్లో తల్లిదండ్రులు, పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యార్థి దశ నుండి స్త్రీల పట్ల అవగాహన పెంపొందించడం ద్వారా యువకులు పెడదోవ పట్టకుండా చూడాలన్నారు. కోల్‌కత్తాలో జూనియర్ మహిళా వైద్యురాలిపై జరిగిన అత్యాచారం, దారుణ హత్యను ఖండించిన విద్యార్థులు అదే సమయంలో దేశ వ్యాప్తంగా స్త్రీలపై జరిగిన అత్యాచారం, హత్య సంఘటనలను పరిగణలోకి తీసుకుని పరిష్కరించాలని కోరారు. అదేవిధంగా రోడ్డు ప్రమాదాలపై సీటుబెల్ట్, హెల్మెట్ పెట్టుకోవాలనీ ప్రచారం చేస్తున్నారని అన్నారు. థియేటర్‌లలో సినిమా ప్రారంభించే ముందు సిగరెట్ స్మోకింగ్‌పై కలిగే అనర్థాలను వివరిస్తూ ప్రకటనలు ఇస్తున్నారని గుర్తు చేశారు. మరి అదేవిధంగా స్త్రీలను గౌరవించాలని రేడియో ప్రచారాలలో, టివి ప్రచారాలలో, మొబైల్ రింగ్‌టోన్స్‌లో ప్రత్యేక ప్రకటనలు చేయాలని సూచించారు.

## ఘనంగా బిపి మండల్ జయంతి వేడుకలు

తిరుపతి కార్పొరేషన్, ఆగస్టు 25, ప్రభాతవార్త



బిసి రిజర్వేషన్ పితామహుడు బిపి మండల్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. బిసి సంఘర్షణ సమితి ఆధ్వర్యంలో డిబిఆర్ హాస్పిటల్ రోడ్డులోని బిపి మండల్ విగ్రహం వద్ద ఆదివారం 106వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మేయర్ శిరీష, ఎమ్మెల్సీ సిపాయి సుబ్రమణ్యం, బిసి సంరక్షణ సమితి గౌరవాధ్యక్షులు బునగాని లక్ష్మయ్య, కార్పొరేటర్లు నారాయణ, అనిత, అకిపల్లి లక్ష్మయ్య, సాకం ప్రభాకర్, అశోక్ సామ్రాట్ యాదవ్, కేశవులు, వవాసు యాదవ్, రఫీ, వెంకటరమణ, రమణ, బాబు, అరుణ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ద్రౌపది అమ్మవారికి పులివర్తి నాని పట్టువస్త్రసాలు

రామచంద్రాపురం, ఆగస్టు25 ప్రభాతవార్త:



సి.రామాపురంలో నిర్వహిస్తున్న మహాభారత ఉత్సవాలలో ఆదివారం ఎంఎల్ఏ పులివర్తి నాని, టిడిపి నాయకుడు మబ్బు దేవనారాయణ రెడ్డి అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వేదమంత్రోచ్చారణల నడుమ పూర్ణకుంభ స్వాగతం పలికి అమ్మవారి దర్శన ఏర్పాట్లు గావించారు. అమ్మవారిరి ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థప్రసాదాలు అందజేసి, ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు తిరుమల రెడ్డి, మాజీ ఎంపిపి తానికొండ కేశవులు నాయుడు, జనార్ధన్ చౌదరి, ముడిపల్లి సురేష్ రెడ్డి, కె.మునిరామిరెడ్డి, కె.నరశింహారెడ్డి, కె.ముద్దుకృష్ణారెడ్డి, కె.ధనంజయ రెడ్డి, కె.గిరిధర్ రెడ్డి, సుబ్రమణ్యం రెడ్డి, అమర్‌నాథ్ రెడ్డి, రంజిత్ కుమార్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఇన్‌ఛార్జి అదనపు ఎస్పీగా కులశేఖర్

తిరుమల,ఆగస్ట్ 25ప్రభాతవార్తప్రతినిధి:



తిరుమల శాంతిభద్రతల పర్యవేక్షణకు అదనపు ఎస్పీ ఇన్‌ఛార్జిగా తిరుపతి అడ్మిన్ అదనపుఎస్పీ కులశేఖర్ బాధ్యతలు చేపట్టారు. ఆదివారం ఉదయం ఆయన తిరుమలలోని కార్యాలయంలో విధులు నిర్వహించారు. బ్రహ్మోత్సవాల సమయంలో పోలీసు అధికారులు, సిబ్బంది పర్యవేక్షణకు ఆయన ప్రత్యేకంగా విధులు నిర్వర్తిస్తారు. అనంతరం ఆయన శ్రీవారిని దర్శించుకున్నారు.

## బిపి మండల్ ఆశయసాధనకు కృషి

-ఓబిసి ఘననివాళులు

తిరుపతిటౌన్, ఆగస్ట్ 25ప్రభాతవార్త:



ఓబిసి రిజర్వేషన్ల పితామహుడు బిపి మండల్ జయంతి సందర్భంగా ఆదివారం ఉదయం నగరంలోని ఆయన విగ్రహానికి బిజెపి నాయకులు పుష్పాంజలి ఘటించారు. ఓబిసిలకు రిజర్వేషన్‌ల కోసం మండల్ ఎంతో కృషి చేశారని, ఆయన ఆశయసాధనకు అందరం కృషిచేయాలని బిజెపి నాయకులు గుండాల గోపీనాథరెడ్డి, సుబ్రమణ్యంయాదవ్, తొండమానాటి సుబ్రమణ్యంరెడ్డి, పణిభూషన్‌రెడ్డి, చెంగల్‌రాయులు, ధనశేఖర్, సుబ్బుయాదవ్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు సైన్స్‌పట్ల అవగాహన

తిరుపతిటౌన్, ఆగస్ట్ 25ప్రభాతవార్త:



నేడు విద్యార్థులు సైన్స్‌పట్ల అవగాహన కలిగిఉండాలని, పర్యావరణాన్ని కాపాడే చిత్రాలను గీస్తున్న పారిశుధ్యకార్మికులు వంటి వాటిని ప్రధాని మోదీ ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఆదివారం మన్‌కీబాత్‌లో ప్రధాని విసి ద్వారా నిర్వహిస్తున్న కార్యక్రమాలు అందరికీ స్ఫూర్తిదాయకమని బిజెపి నాయకులు గుండాల గోపీనాథరెడ్డి, సుబ్రమణ్యంయాదవ్, తొండమానాటి సుబ్రమణ్యంరెడ్డి, పణిభూషన్‌రెడ్డి, చెంగల్‌రాయులు, ధనశేఖర్, సుబ్బుయాదవ్, శేఖర్ తదితరులు వీక్షించారు.

## హథీరాంజీ బాబా ఆస్తులను పరిరక్షించండి

- టిటిడి ఇవోను కొరిన బావాజీ ఆలయ ధర్మకర్త శివ నాయక్

తిరుపతిరూరల్, ఆగష్టు25 ప్రభాతవార్త:



అన్యాక్రాంతమైతున్న శ్రీహథీరాంజీ బాబా ఆస్తులను పరిరక్షించాలని టిటిడి ఇవో శ్యామలరావును బావాజీ ఆలయ ధర్మకర్త శివ నాయక్ కోరారు. ఈ మేరకు టిటిడి ఇవో శ్యామలరావును మర్యాదపూర్వకంగా కలిసి హథీరాంజీ బాబా ఆస్తులను పరిరక్షించాలని కొరినట్లు తెలిపారు. ప్రపంచంలోనే మెట్టమెదటిసారిగా వేదాంతపురం గ్రామ పంచాయతీలో నిర్మితమైతున్న బావాజీ ఆలయాన్ని సందర్శించాలని కోరారు. ప్రతి శనివారం భోగ భండారో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి వచ్చే భక్తులకు అన్నదానం చేస్తున్నట్లు తెలిపారు. ఆలయ నిర్మాణంలో దాతలు విరివిగా విరాళాలు అందజేసి, దాతృత్వాన్ని చాటుకోవాలని సూచించారు.

## ఆర్‌సీఆర్ బిజినెస్ కళాశాలలో వికసించిన విద్యా కుసుమాలు



**రేణిగుంట, ఆగస్టు 25 ప్రభాతవార్త:** రేణిగుంట మండలం కరకంబాడి-తిరుపతి మార్గంలోని ఆర్‌సీఆర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ టెక్నాలజీ కళాశాలకు చెందిన ఐదు మంది విద్యార్థులు ఎంసీఏ మొదటి సెమిస్టర్ పరీక్షల్లో ఉత్తమ మార్కులు సాధించి అందరి మన్ననలను పొందుతున్నారు. శ్రీ వెంకటేశ్వర విశ్వ విద్యాలయం విడుదల చేసిన పరీక్ష ఫలితాల్లో యూనివర్సిటీ పరిధిలో ఆర్‌సీఆర్ కళాశాల విద్యార్థులు బి.రాకేష్(8.58), ఏ.లక్ష్మి(8.48), ఏ.లోకేష్(8.46), కె.శ్రావణి(8.43), కె.కిరణ్‌కుమార్(8.40), జీపీఏ గ్రేడ్ మార్కులు సాధించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్, డైరెక్టర్ రవికుమార్ మాట్లాడుతూ విద్యార్థులకు అధ్యాపక బృందం మంచి విద్యతో పాటు నైతిక విలువలను క్రమశిక్షణను బోధించడం వల్ల విద్యార్థులు మంచి మార్కులు సాధించగలిగారన్నారు. విద్యార్థులను అభినందించిన వారిలో కళాశాల డైరెక్టర్ రవికుమార్‌చౌదరి, కరస్పాండెంట్ శివప్రసాద్‌వర్మ, విభాగాధిపతులు నిరీష, లలిత, అధ్యాపకులు సతీష్, మురళి, మణికంఠ, బోధన, బోధనేతర సిబ్బంది ఉన్నారు. మార్కులు సాధించిన విద్యార్థులకు కళాశాల డైరెక్టర్ రవికుమార్ చౌదరి, కరస్పాండెంట్ శివప్రసాద్‌లు యోగ్యతా ధృవీకరణ పత్రాలు, పతకాలు అందజేశారు.

## లోకా ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యా వలంటీర్లు నియామకం



**బుచ్చినాయుడు కండ్రిగ, ఆగస్టు 25 ప్రభాతవార్త:** లోకా ఫౌండేషన్ ఆధ్వర్యంలో వరదయ్యపాళెం, బుచ్చినాయుడు కండ్రిగ మండలాల్లోని పాఠశాలల్లో విద్యార్థుల విద్యా ప్రమాణాలు అభివృద్ధే లక్ష్యంగా 56 మంది విద్యా వలంటీర్లను నియమించినట్లు ఆ సంస్థ వైస్ ప్రెసిడెంట్ లోకేష్ తెలిపారు. ఇందులో వరదయ్యపాళెం మండలానికి గాను 39 మంది విద్యా వలంటీర్లను బుచ్చినాయుడు కండ్రిగ మండలానికి గాను 17 మంది విద్యా వలంటీర్లను నియమించినట్లుగా ఆయన పేర్కొన్నారు. నేడు విద్యా వలంటీర్లతో జరిగిన సమావేశంలో సంస్థ జనరల్ మేనేజర్ సునీల్‌జీ మాట్లాడుతూ విద్యార్థులు సామర్థ్యాలను పెంపొందించడంలో ప్రతి ఒక్క విద్యా వలంటీరు నిబద్ధతతో పనిచేయాలని, పిల్లల నైపుణ్యాల అభివృద్ధితో పాటుగా విలువలను కూడా పెంపొందించాలని సూచించారు. ప్రతి నెలలో ఒక రోజు విద్యా వలంటీర్లకు సంస్థ ఆధ్వర్యంలో శిక్షణ ఇవ్వనున్నట్లు తెలియజేశారు. లోకా ఫౌండేషన్ విద్యా విభాగ కో-ఆర్డినేటర్ హరిగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ గత 22 సంవత్సరాలుగా విద్యాభివృద్ధికి సంస్థ చేస్తున్న కృషిని కొనియాడారు.

## టీడీపీ సీనియర్ నాయకుడి మాతృమూర్తి మృతికి సంతాపం



**విజయపురం, ఆగస్టు 25 ప్రభాతవార్త:** మండలంలోని మాధవరంలో టీడీపీసీనియర్ నాయకుడు జయరాజ్ మాతృమూర్తి మాసిలా మణియమ్మ మృతికి ఆదివారం చిత్తూరు పార్లమెంట్ అధికార ప్రతినిధి చినబాబు, మండల టీడీపీ నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. రాష్ట్ర టీడీపీ బీసీసెల్ అధికార ప్రతినిధి చుక్కా ధనంజయ యాదవ్, చిత్తూరు పార్లమెంట్ కార్య నిర్వాహక కార్యదర్శి బాలసుబ్రహ్మణ్యంరాజు, మండల టీడీపీ అధ్యక్షుడు రమేష్‌రాజు, ప్రధాన కార్యదర్శి బాబుయాదవ్, నాయకులు శివలింగం, దశరథరాజు,సుధాకర్‌రాజు, మునిభాస్కర్‌రాజు, కపిల్, శరత్, ఉదయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఆపస్ ఆధ్వర్యంలో బీపీ మండల్‌కి పుష్పాంజలి

తిరుపతి విద్య, ఆగస్టు 25, ప్రభాతవార్త



బీపీ మండల్ జయంతిని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం తిరుపతి జిల్లా శాఖ తరపున పెద్ద ఎత్తున ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తిరుపతి జిల్లా అధ్యక్షుడు తూకివాకం నాగరాజు మాట్లాడుతూ వెనుకబడిన తరగతుల వారి అభివృద్ధి కొరకు 40 సిఫార్సులు చేశారని, విద్యా రంగం అభివృద్ధికి వెనకబడిన వర్గాల సంక్షేమానికి విశేషమైన కృషి చేశారని ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శి గట్ల సాంబిరెడ్డి, జిల్లా సహాధ్యక్షుడు డాక్టర్ మొగ్రిమేకల దేవరాజులు, నాయకులు బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని యువకుడు మృతి

శ్రీకాళహస్తిరూరల్, ఆగస్టు 25 ప్రభాతవార్త

మండలంలోని గోవిందరావుపల్లిలో గుర్తు తెలియని వ్యక్తి మృతిచెందినట్లు టుటౌన్ సిఐ రవినాయక్ తెలిపారు. ఈసందర్భంగా మృతుడిపై చారలు ఉండడంతోపాటు చేతిపై కె ప్లస్ పి అన్న పచబొట్టు ఉండడంతో స్థానికులు రూరల్ పోలీసులకు సమాచారం అందించారు. మృతదేహాన్ని పరిశీలించిన అనంతరం శ్రీకాళహస్తి ఏరియా ఆస్పత్రికి తరలించి మార్చురీలో ఉంచారు. మృతుడి వివరాలు తెలిస్తే 9440900722, 7330823611 నంబర్‌కు పోన్ చేయాలని కోరారు.

## ఉత్కర్ష మహోత్సవంలో పాల్గొన్న సంస్కృత వర్సిటీ వైస్ ఛాన్సలర్ కృష్ణమూర్తి

తిరుపతి విద్య, ఆగస్టు 25, ప్రభాతవార్త

శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం న్యూఢిల్లీలో నిర్వహించిన రెండు రోజుల ఉత్కర్ష మహోత్సవ కార్యక్రమంలో జాతీయ సంస్కృత విద్యాలయం తిరుపతి నుండి విశ్వవిద్యాలయ వైస్ చాన్సలర్ ప్రొ.జి.ఎస్.ఆర్ కృష్ణమూర్తి, విశ్వవిద్యాలయ బృందం పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఉత్కర్ష మహోత్సవ కార్యక్రమంలో విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ ప్రొ. కృష్ణమూర్తి విశ్వవిద్యాలయ ప్రగతిని అందరికీ వివరించడం జరిగింది. ప్రస్తుత కాలంలో సంస్కృత భాష అభివృద్ధికి చేయవల్సినటువంటి పనులు, ఏ విధంగా సంస్కృత భాషను విశ్వవ్యాప్తం చేయాలనేటువంటి అంశాలపైన వ్యాఖ్యానించారు. ప్రాచ్య విద్యా భూషణ్ అవార్డుల ప్రధానం చేసారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ నుండి ఇన్చార్జి రిజిస్ట్రార్ ప్రొ. ఆర్.జె రమాశ్రీ, అకడమిక్ డీన్ ప్రొ. రజనీకాంత్ శుక్ల, సాహిత్య సంస్కృతి డీన్ ప్రొ. ఎన్. లత, ప్రొ. శివరాం భట్, డా.జెబి చక్రవర్తి, డా. సోమనాథ్ దాస్, డా. ప్రదీప్ కుమార్ బాగ్, డా. మనోజ్ షిండే, ఈశ్వరయ్య, బాలాజీ తదితర బృంద ఉత్కర్ష పాల్గొన్నారు.

## విజయవంతంగా జరిగిన రక్తదాన శిబిరం

ఏర్పేడు, ఆగస్టు25, ప్రభాతవార్త;



మండల కేంద్రమైన ఏర్పేడు సంత మైదానం వినాయకస్వామి వారి ఆలయం వద్ద ఆదివారం యువ సమాజ్ నిర్మాణ చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో తిరుపతి రుయా బ్లడ్ బ్యాంక్ సిబ్బంది పర్యవేక్షణలో సంస్థ ప్రతినిధులు పిలుపు మేరకు రక్తదాన శిబిరంలో స్వచ్ఛందంగా రక్త దాతలు మరియు సంస్థ సభ్యులు 35మంది రక్తదానం చేశారు. ఈకార్యక్రమంలో సంస్థ రాష్ట్ర అధ్యక్షులు తాళిక్కాల్ వెంకటేశ్వర్లు రక్తదానం చేశారు. ఈకార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ గానుగపెంట రమేష్, ఎంజేఆర్ ప్రిన్సిపాల్ కెఎన్‌వి రావు, పాతవీరాపురం వీఆర్వో బాబు, దాతలు బాల గురు, నరేష్, నరేంద్ర భరత్, పరమేష్, శేషాద్రి, ప్రశాంత్, భానుప్రకాష్, గురుప్రసాద్, సునీల్, కల్యాణ్, నాగరాజు, రుయా బ్లడ్ బాంక్ టెక్నీషియన్స్ రుఘురాం చౌదరి, కౌన్సిలర్ వాహిని ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## జంగాలపల్లిలో కావడి మహోత్సవం

ఏర్పేడు, ఆగస్టు25, ప్రభాతవార్త;



మండలంలోని జంగాలపల్లి గ్రామంలో గ్రామస్తులు ఆదివారం కావడి మహోత్సవం నిర్వహించారు. ఉమ్మడిగా గ్రామస్తులందరు కలసి తిరుత్తణి కి కావడితో హరోం హర అంటూ కావడిలు మోసుకొని వెళ్లారు. ఈకార్యక్రమంలో సర్పంచి బొర్ర నారాయణ, గ్రామస్తులు అందరూ కావడితో తరలి వెళ్లారు.

## కరాటే సాధనతో ఆత్మ రక్షణ, ఆత్మ విశ్వాసం పెరుగుతుంది

-సత్యవేడు సిఐ మురళి నాయుడు

సత్యవేడు,ఆగష్టు 25,ప్రభాతవార్త:



కరాటే సాధనతో ఆత్మరక్షణ, ఆత్మ విశ్వాసం పెరుగుతుందని సత్యవేడు సిఐ మురళి నాయుడు అన్నారు. ఆదివారం స్థానిక బాలుర పాఠశాల కళావేదిక వద్ద ఏర్పాటు చేసిన కొబ్రో, కరాటే వెపన్స్ ట్రైనింగ్ కార్యక్రమానికి సిఐ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కరాటే మాస్టర్లు ఆయనను పూలమాల, శాలువాతో సత్కరించారు. ఈసందర్భగాసిఐ మాట్లాడుతూ కరాటే మెరుగైన శారీరక ధృఢత్వం, బలం, సమన్వయంతో సహా అనేక ప్రయోజనాలను అందిస్తుందని, ఇది అభ్యాసకుల స్వీయ రక్షణనైపుణ్యాలు పెంపొందించుకునేందుకు ఎంతగానో దోహదపడుతుందన్నారు. విద్యార్థులు చదువుతో పాటు కరాటేలోనూ రాణించాలని ఆయన సూచించారు. ఈకార్యక్రమంలో కరాటే మాస్టర్లు జాన్సన్, సుబ్రమణ్యం, ఏలుమలై,బాబు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీసిటీలో అత్యాధునిక ఫిట్‌నెస్ సెంటర్ ప్రారంభం



**సత్యవేడు,ఆగష్టు 25,ప్రభాతవార్త:** సామాజిక మౌళిక సదుపాయాల కల్పనలో భాగంగా స్థానిక క్రీక్ సైడ్ రెసిడెన్షియల్ సమీపంలోని షాపింగ్ ఆర్కెడ్‌రెండవ అంతస్తులో ఫిట్‌నెస్ జోన్ పేరిట నూతన ఎయిర్ కండిషన్డ్ జిమ్‌ను శ్రీసిటీ ప్రారంభించింది. నివాసితులు ఫిట్‌నెస్ అవసరాలను తీర్చడానికిసుమారు రూ॥30లక్షల పెట్టుబడితో ఆధునిక సౌఖర్యాలతో దీనిని ప్రారంభించారు. ఆదివారం రాక్‌వర్త్ పరిశ్రమకు చెందిన శ్రీరాం, శ్రీసిటీ వైస్ ప్రెసిడెంట్‌రమేష్ కుమార్ నివాసితుల సమక్షంలో లాంఛనంగా ప్రారంభించారు. జిమ్ ఏర్పాటు పట్ల శ్రీసిటీ ఎండీ రవీంద్ర సన్నారెడ్డి తన ప్రకటనలో సంతోషం వ్యక్తం చేశారు. స్థానిక విద్యార్థులు, ఉద్యోగులు, వారి కుటుంబాలు ఈ ఫిట్ నెస్ సెంటర్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. జిమ్‌ట్రైనర్, మిస్టర్ ఆంధ్రా బాడీ బిల్డర్ వెట్టి శివాజీ, స్థానిక పరిశ్రమల ఉద్యోగులు పాల్గొన్నారు.

# తిరుపతి డివిజన్

## అలరించిన గోపికలు, చిన్ని కృష్ణులు



తొట్టంబేడు, ఆగస్టు 25 ప్రభాతవార్త

శ్రీకృష్ణాష్టమి సందర్భంగా పట్టణంలోని చెంచులక్ష్మి కాలనీ సమీపంలో ఉన్న శ్రీకృష్ణ మందిరంలో వెలసిన స్వామివారికి విశేషపూజలు, అభిషేకాలు నిర్వహించి అలంకరణ చేపట్టారు. కాగా పలువురు ముందస్తుగా చిన్నారులు గోపికలు, శ్రీకృష్ణుని వేషధారణలో అలరించారు. చిన్నారి అనన్య గోపిక వేషధారణలో శ్రీకృష్ణునికి పూజలు చేస్తూ కనువిందుచేయగా, చిన్నారులు లక్ష్మీవల్లభసాయిశ్రీకృష్ణలు కృష్ణుని వేషధారణలోఅలరించారు.

## మరపురాని మహామనిషి..శాంతారాం జె.పవార్

శ్రీకాళహస్తి, ఆగస్టు 25 ప్రభాతవార్త



శ్రీకాళహస్తిలో మరపురాని మనిషి శాంతారాంజె.పవార్ అని పలువురు అన్నారు. ఆదివారం 71వ జయంతిని ద స్కూల్ ఆవరణలో ఆయన కుమార్తె డాక్టర్ అర్చన, సోదరులు జనార్ధన్‌రావుజె.పవార్ సారధ్యంలో ఉత్సవాలను నిర్వహించారు. ఈసందర్భంగా ద స్కూల్ ఆవరణలో ఉన్న ఆలయన శిలావిగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా విచ్చేసిన పలువురు వక్తలు మాట్లాడుతూ సమాజంలో శ్రీకాళహస్తిలో అందరి హృదయాల్లో శాశ్వత స్థానం సాధించిన మిత్రులు శాంతారాం జె.పవార్ ఒక్కరే అన్నారు. అలాంటి నాయకులు ఇకలేడు..రారని ఆయన జనంతో మమేకమైన తీరు ఎన్నటికీ మరువరాదన్నారు. రాజకీయంగా ఆధ్యాత్మికంగా కులమతాలకు అతీతంగా రాణించిన ఆయన విద్యాపరంగా సేవలందించడం అభినందనీయం అని నేడు ఆయన మన మధ్య లేకపోయినా ఆయన జ్ఞాపకాలు, స్నేహభావం విడదీయరాదని అన్నారు. అనంతరం ద స్కూల్ ఆవరణలో ఉన్న శాంతారాం జె.పవార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ద స్కూల్ కరస్పాండెంట్ జనార్ధన్‌రావు వి.పవార్, హెచ్ఎం పి.విశాల, పట్టణ ప్రముఖులు గాజుల సత్యనారాయణ, టౌన్‌బ్యాంకు ఛైర్మన్ శెట్టిపల్లిసురేష్, శెట్టిపల్లి సుబ్రమణ్యం, ఆవులజయరాం, రాము, ప్రతాప్‌రావు పవార్, పరమేశ్వరరావు పవార్,మధు, మాజీ కౌన్సిలర్ మహబూబ్‌బాషా పలువురు సన్నిహితులు పాల్గొన్నారు.

## ఎంజిఎం పాఠశాలలో శ్రీకృష్ణజన్మాష్టమి వేడుకలు

శ్రీకాళహస్తి, ఆగస్టు 25 ప్రభాతవార్త



పట్టణంలోని ఎంజిఎం పాఠశాలలో ముందస్తుగా శ్రీకృష్ణజన్మాష్టమి వేడకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాల్లో ఎంజిఎం స్కూల్ విద్యార్థిని విద్యార్థులు కృష్ణుడు, గోపికలు వేషధారణలో వచ్చి పాటలు నృత్యాలతో అలరించారు. మరియు చిన్నారులు ఉట్టికొట్టి వారి యొక్క ఆనందభావాలను వ్యక్తపరిచారు. ఈసందర్భంగా ఎంజిఎం డైరెక్టర్ గుడ్లూరు మయూర్ మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులకు మన సంస్కృతి, సంప్రదాయాలను ముందు తరాల వారికి విద్యారథ్థ దశ నుంచే తెలియపరచడం మన సంప్రదాయాలని కొనియాడారు. విద్యతోపాలు విలువలు, ఆధ్యాత్మికత, పండుగల ప్రాముఖ్యలను తెలియజేస్తున్నామని తెలిపారు. అనంతరం చిన్నారులు శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలో అలరించారు.ఎంజిఎం కళాశాల ప్రిన్సిపల్ రత్నం, పాఠశాలల సిబ్బందిపాల్గొన్నారు.

## విక్రమ్ నెక్స్ జెన్‌లో కృష్ణాష్టమి వేడుకలు

శ్రీకాళహస్తి, ఆగస్టు 25 ప్రభాతవార్త



పట్టణంలోని కొత్తకోనేరువీధిలో ఉన్న విక్రమ్ నెక్స్ జెన్ అప్పర్ ప్రైమరీ పాఠశాలలో శనివారం ముందస్తుగా శ్రీకృష్ణజన్మాష్టమి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించుకున్నారు. చిన్నారులు వివిధ వేషధారణలో అలరిస్తూ కొందరు శ్రీకృష్ణులు, గోపికల వేషధారణలో అలరించడంతో తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు. శ్రీకృష్ణుని చరిత్ర గురించి ఉపాధ్యాయులు చిన్నారులకు వివరించారు. ఈసందర్భంగా విక్రమ్ విద్యాసంవత్సల డైరెక్టర్ డాక్టర్ జి.చంద్రశేఖర్, కరస్పాండెంట్ కె.మునిలక్ష్మి, ప్రిన్సిపల్ ఉమాదేవిలు హాజరై శ్రీకృష్ణుని చరిత్ర ఆయన మహనీయత గురించి వివరించారు. చిన్నారులు కృష్ణుడు, గోపికల వేషధారణలో అలరించడంతో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, అభినందించడంతో పాటు ఎంజిఎం పాఠశాల డైరెక్టర్ గుడ్లూరుమయూర్ చిన్నారులను అభినందించారు.

## పార్టీ సభ్యత్వ నమోదుపై మండలంలో అవగాహన

తొట్టంబేడు, ఆగస్టు 25 ప్రభాతవార్త




పార్టీ సభ్యత్వ నమోదుపై ఆదివారం శ్రీకాళహస్తి, రూరల్, తొట్టంబేడు మండలాల్లో కార్యవర్గ సమావేశాలను స్థానిక పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. తొలుత ఆదివారం తొట్టంబేడు మండలం వేడాంకృష్ణయ్య అధ్యక్షతన తొట్టంబేడు మండల సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిధిగా బిజెపి రాష్ట్ర కార్యదర్శి కోలా.ఆనంద్ కుమార్ మాట్లాడుతూ ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి పార్టీ సాధారణ సర్వసభ్యసమావేశం నిర్వహిస్తామని ఇందులో భాగంగానే గతంలో నరేంద్రమోడీ సారధ్యంలో బిజెపి పార్టీ ప్రపంచంలోని అత్యధిక సభ్యత్వనమోదు చేసిన పార్టీగా రికార్డు సృష్టించిందని ప్రస్తుతం గతంలో కంటే మించిన పార్టీ సభ్యత్వాలు నమోదు చేయాలని కార్యకర్తలకు కోలా ఆనంద్ పిలుపునిచ్చారు. అనంతరం పట్టణ అధ్యక్షులు గరికపాటి రమేష్‌బాబు ఆధ్వర్యంలో పట్టణ కమిటీ సమావేశం, సాయంత్రం రూరల్ మండల అధ్యక్షులు కూనాటి సురేష్ ఆధ్వర్యంలో మండల సమావేశాలు ఏర్పాటు చేశారు. ఈ సమావేశాలకు అసెంబ్లీ పార్టీ కో కన్వీనర్ మేళాగారం సుబ్రమణ్యంరెడ్డి పట్టణ కమిటీ సభ్యులతో మాట్లాడుతూ గతంలో 2019న రాష్ట్రంలో అత్యధిక సభ్యత్వాలు నమోదు చేసి నియోజకవర్గానికి రాష్ట్రంలో మొదటి స్థానాన్ని మేళాగారం సుబ్రమణ్యంరెడ్డి స్పష్టం చేశారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కొండేటి గోపాల్, రాష్ట్ర ఓబిసి మోర్చా కార్యవర్గ సభ్యులు ఎస్వీరమణ, సొట్టసుకుమార్, మండల అధ్యక్షులు గరికపాటి రమేష్‌బాబు, వేడాంకృష్ణయ్య, జివిఅమర్‌నాథ్, రామ్ ఉమాసింగ్, లింగాబత్తిన గోపాల్, కన్నా, వెంకటేశ్వర్లు, పుచ్చకాయలు రమేష్, కిరణ్, మణి, వాసుయాదవ్, పుణ్యండిల్లీకుమార్, కందాటిమునిరాజ, బాలాజీ, రవిచంద్ర, బిందు, వేములతిరుపాల్‌నాయుడు రవి ఆచారి, పెద్దాసరి శివారెడ్డి, నాగశేషు, కుమార్‌నాయుడు, కుమార్, సుబ్రమణ్యంరాజు, ఇసుకగుంట గోపి తదితరులు పాల్గొన్నారు.

## చిట్టత్తూరులో జనసేన జెండా ఆవిష్కరణ

.తొట్టంబేడు, ఆగస్టు 25 ప్రభాతవార్త

సార్వత్రిక ఎన్నికల అనంతరం అంగరంగ వైభవంగా రాష్ట్రంలో మొట్టమొదటి సారిగా నియోజకవర్గంలోని తొట్టంబేడు మండలం చిట్టత్తూరు పంచాయతీలో జనసేన జెండాను నియోజకవర్గ ఇన్‌ఛార్జి వినుత కోట అన్నారు. ఈసందర్భంగా మండల అధ్యక్షులు పేట చంద్రశేఖర్ ఆధ్వర్యంలో వందలాది జనసైనికులు, గ్రామస్తుల నడుమ జనసేన జెండా ఆవిష్కరణ వైభవంగా నిర్వహించి జై జనసేన, పవన్‌కళ్యాణ్ నాయకత్వం వర్ధిల్లాలని నినాదాలు చేశారు. ఈసందర్భంగా వినుత కోట మాట్లాడుతూ ఎన్నికల అనంతరం మొదటి సారిగా నియోజకవర్గంలో జెండా ఆవిష్కరణ చేయడం మిగిలిన నియోజకవర్గాల వారికి స్ఫూర్తికి నిలుస్తుందని రానున్న రోజుల్లో నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలోను జనసేన జెండా ఆవిష్కరిస్తామని తెలిపారు. ఉపముఖ్యమంత్రిగా, పంచాయతీరాజ్‌శాఖ మంత్రిగా పవన్ కళ్యాణ్ గ్రామాల అభివృద్ధి చేస్తున్న కృషిని గ్రామంలోని ప్రజలు మహిళలు అభినందించి సంతోషాన్ని వ్యక్తం చేశారు. అనంతరంగ్రామంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో పెద్ద ఎత్తున జనసేన నాయకులు, జనసైనికులు, వీర మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ చెత్తమనాయుడుకు పరామర్శ

.తొట్టంబేడు, ఆగస్టు 25 ప్రభాతవార్త



మండలంలోని పూడి గ్రామంలో ఉన్న తెలుగుదేశంపార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ చెరుకు చెత్తమనాయుడు సతీమణి తులసమ్మ మృతిచెందిన విషయం విదితమే. దీంతో ఆదివారం ఉత్తరక్రియలకు ఎంపి సిఎం రమేష్ సోదరుడు సిఎం సురేష్, రాష్ట్ర తెదేపా కార్యదర్శి గాలిచలపతినాయుడు, మండల పారట్ట అధ్యక్షుడు గాలిమురళీనాయుడు, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు చింతపట్ల భాస్కర్‌నాయుడుమాజీ వైస్ ఎంపిపఇ చోడవరం చంద్రారెడ్డి, పేట బాలాజీరెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ మిన్నల్‌రవి, బిసి కార్యదర్శి మునిరాజయాదవ్, వాణిజ్య విభాగం అధ్యక్షులుశేషమనాయుడు,నాగమణినాయుడు,జలగంచక్రి,బాలమురళీ తదితర నాయకులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు మొక్కలు పెంపకం అవసరం

.తొట్టంబేడు, ఆగస్టు 25 ప్రభాతవార్త



మండలంలోని పూడి గ్రామంలో సుమారు 500 అల్లనేరేడు, జామ బాదం, సపోటా, నేరేడు, మామిడి మొక్కలను ప్రతి ఇంటికి ఒకటి చొప్పున స్పందన స్వచ్ఛంద సేవా సంస్థ మరియు చాగణం లలితమ్మ, భాస్కర్‌రావు మెమోరియల్ ట్రస్టు ఆధ్వర్యంలో గ్రామస్తులకు పంపిణీచేశారు. జెబిఎన్ ఫార్మ్ అధినేత జలగంశ్యాం, జలగంచక్రినాయుడు,మాధవనాయుడు, జలగంశ్రీనివాసులు, జలగం వేణుగోపాల్‌నాయుడు, ఆధ్వర్యంలో మొక్కలను పంపిణీచేశారు.ఈసందర్భంగా స్పందన స్వచ్ఛంద సేవాసంస్థ నిర్వాహకులు జలగం బాలమురళీ మాట్లాడుతూ నేడు పర్యావరణాన్ని పరిరక్షించాలంటే మొక్కలు ఎంతో అవసరమని ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని పర్యవేక్షించాలని ప్రతి చిన్నారి తన పుట్టిన రోజున చెట్టును నాటాలన్నారు. కార్యక్రమంలో పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

